“ మీరే చదువరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

“ మీరే విలేకరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

మంగళవారం TUESDAY 30-9-2025 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 | సంచిక: 92 Issue: 92

Published from Jagitial
www.evarthalu.com


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు ఆశ్వయుజ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:09 సూర్యాస్తమయం - సా. 6:04 తిథిః పంచమి మ. 12:03 వరకు తరువాత షష్ఠి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం అనురాధ రా. 1:00ం వరకు తరువాత జ్యేష్ఠ యోగం ప్రీతి రా. 11:44 వరకు కరణం భాలవ మ. 12:03 వరకు కౌలవ రా. 1:16ం వరకు వర్జ్యం ఉ. 7:44 నుండి ఉ. 8:32 వరకు దుర్ముహూర్తం ఉ. 7:44 నుండి ఉ. 8:32 వరకు రాహుకాలం ఉ. 9:08 నుండి ఉ. 10:37 వరకు యమగండం మ. 1:36 నుండి మ. 3:05 వరకు గుళికాకాలం ఉ. 6:09 నుండి ఉ. 7:38 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:33 నుండి తె. 5:21 వరకు అమృత ఘడియలు మ. 1:26 నుండి మ. 3:14 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:43 నుండి మ. 12:30 వరకు గమనిక: “ం” అనగా మరుసటి రోజున



నేటి అవతారం: దుర్గా దేవి
శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, విజయవాడ

# మన బతుకమ్మ.. పూల పర్వతం


## గిన్నిస్ పుటల్లోకి భారీ బతుకమ్మ.. సరూర్‌నగర్ స్టేడియంలో 63.11 అడుగుల ఎత్తుతో ఏర్పాటు

### రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ సంబురాలు

తెలంగాణ అస్తిత్వం, సంస్కృతికి నిలువెత్తు రూపమైన బతుకమ్మ పండుగ ప్రపంచ ఖ్యాతిని గడించింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో పర్యాటక శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ‘మన బతుకమ్మ సంబరాలు’ ఏకంగా రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకుని సరికొత్త చరిత్ర లిఖించాయి. ప్రత్యేకంగా తయారుచేసిన 63 అడుగుల ఎత్తైన బతుకమ్మ ప్రపంచంలోనే అత్యంత భారీ బతుకమ్మగా రికార్డు సృష్టించింది. ఈ అద్భుత కళాఖండాన్ని రూపొందించడానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సుమారు రెండు నెలల పాటు కృషి జరిగింది.

సరూర్‌నగర్/హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): పూలతో, ప్రత్యేక అలంకరణలతో కూడిన ఈ భారీ బతుకమ్మ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మరో రికార్డును నెలకొల్పుతూ.. ఒకేసారి 1354 మంది మహిళలు ఈ భారీ బతుకమ్మ చుట్టూ లయబద్ధంగా బతుకమ్మ ఆడారు. ఈ ప్రదర్శన ‘అతిపెద్ద జానపద నృత్యం’ విభాగంలో గిన్నిస్ రికార్డును నమోదు చేసింది. వేల సంఖ్యలో మహిళలు ఒకే తాటిపై, ఒకే లయలో ఆడిన ఈ నృత్య రూపకం, తెలంగాణ మహిళా శక్తిని, సాంస్కృతిక వైభవాన్ని కళ్లకు కట్టింది. ఈ చారిత్రక ఘట్టాన్ని తరువాయి 2 వ పేజీలో...





# మెలోడీ.. మరోసారి!

## మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట

న్యూఢిల్లీ: భారత్, ఇటలీ దేశాల మధ్య బలపడుతున్న స్నేహ బంధానికి, ఇరు దేశాల ప్రధానుల మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధానికి నిదర్శనంగా ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ రాసిన ఆత్మకథకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ‘ముందుమాట’ రాశారు. అంతేకాదు, ‘ఆలోచనలను, హృదయాన్ని ఏకం చేసే అసాధారణ రాజకీయ నాయకురాలు’ అంటూ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్‌లో ‘ఐ యామ్ జార్జియా - మై రూట్స్, మై ప్రిన్సిపుల్స్’ పేరుతో విడుదల కానున్న ఈ పుస్తకానికి మోదీ -2 వ పేజీలో...

# ఇక పల్లె పోరు

## మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

అన్న ఒక పార్టీ..
తమ్ముడు ఇంకో పార్టీ..
ఇష్టమున్నోడు మన పార్టీ
ఇంటి పక్కోడు వేరే పార్టీ..
పగోడు ఓడిపోవాలె..
మనోడు గెలిచిరావాలె..
ఇదే ఇప్పటి సమరం..
పల్లెలన్నీ గరం గరం..
రాజకీయ పార్టీల పోరు..
మందు పార్టీల హెూరు..



### మొత్తం 5 దశల్లో ఎన్నికల నిర్వహణ

### తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లకు

### అనంతరం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని వెల్లడి

### తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): తెలంగాణలో స్థానిక సంస్థల యుద్ధానికి తెరలేచింది. గ్రామపంచాయతీలతోపాటు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. పల్లె పోరుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముహూర్తం ఖరారు చేసింది. 31 జిల్లాల్లో 565 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్షణం నుంచే ఎన్నికల నిబంధనలు అమలులోకి వస్తాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆమె.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 12,733 గ్రామ పంచాయతీల్లో, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయి షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నట్లు వివరించారు. రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తరువాయి 2 వ పేజీలో...



### ‘స్థానికం’ చట్టబద్ధంగా చెల్లుబాటు కాదు

తెలంగాణలో నిర్వహించబోయే స్థానిక ఎన్నికలు చట్టబద్ధంగా చెల్లుబాటు కావు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో రేవంత్ సర్కారు డ్రామాలు ఆడుతోంది. కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలి. డబ్బు ఖర్చు పెట్టి మోసపోకండి. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తర్వాత వాటిని హైకోర్టు రద్దు చేసింది. ఎన్నికల్లో ఖర్చుపెట్టిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారు.

– బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు తొలివిడత

నామినేషన్ల స్వీకరణ : అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 15
ఎన్నికల తేదీ అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు నవంబర్ 11

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 19
ఎన్నికల తేదీ అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు నవంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు తొలి విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు అక్టోబర్ 31

**గ్రామ పంచాయతీ ఎన్నికలురెండో విడత**

నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు నవంబర్ 4


**గ్రామ పంచాయతీ ఎన్నికలుమూడో విడత**

నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు నవంబర్ 8



### బంగారం-వెండి ధరలు

| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.11,488 |
| వెండి (గ్రాము): | రూ.153 |
| ప్లాటినం (గ్రాము): | రూ.4,389 |



# విదేశీ సినిమాలపై 100% టారిఫ్

## మరో బాంబ్ పేల్చిన డోనాల్డ్ ట్రంప్

## తెలుగు సినిమాలపై భారీ దెబ్బ

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి యావత్ ప్రపంచాన్ని షాక్ గురిచేసే నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై అమెరికా వెలుపల నిర్మించే చిత్రాలపై 100 శాతం సుంకం విధిస్తామని తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ‘అమెరికా బయట నిర్మించి అమెరికాలో విడుదల చేయాలనుకునే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించబోతున్నాం. ఇతర దేశాలు మా సినిమా వ్యాపారాన్ని దొంగిలించాయి. చిన్న పిల్లాడి చేతిలోంచి మిఠాయిని దొంగిలించినట్లు మా వద్ద నుంచి సినిమా వ్యాపారాన్ని లాక్కున్నాయి’ అని రాసుకొచ్చారు. కాలిఫోర్నియాకు ఉన్న బలహీన, అసమర్థత గవర్నర్ వల్ల ఈ పరిస్థితి వచ్చిందని తరువాయి 2 వ పేజీలో...

# పైరసీ వీరుడికి నెలకు 9 లక్షల జీతం

### క్రిప్టో కరెన్సీ రూపంలో పేమెంట్స్

### వెల్లడించిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

### ఆరుగురి అరెస్టు.. కంప్యూటర్లు స్వాధీనం

# స్థానిక విజయం మాదే

## 6 గ్యారెంటీలతో కాంగ్రెస్ గారడీలు చేసింది.. ఆ పార్టీ ‘బాకీ కార్డు’లే బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రం

## కారుకు అనుకూలంగా రాష్ట్రంలో వాతావరణం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో వాతావరణం బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందని ఉద్ఘాటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో టీటీడీపీ నేత ప్రదీప్ చౌదరి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 6 గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు మర్చిపోలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు తాము ‘బాకీ కార్డులను’ తీసుకెళ్తున్నామని తెలిపారు. బాకీ కార్డుతో కాంగ్రెస్ ప్రతి వర్గానికి పడిన బాకీని ఇంటింటికీ వెళ్లి గుర్తు చేస్తామని వివరించారు. కాంగ్రెస్ ‘బాకీ కార్డులు’ ఇంటింటికీ తీసుకుపోతే.. అదే బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రమని నొక్కిచెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా ఎందుకు కట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సిటీ రోడ్లను కూడా కనీసం పట్టించుకోవడం లేదని ఫైర్ తరువాయి 2 వ పేజీలో...

### విశ్వవాణి



రేగు పళ్లలో ఉండే పాలీఫినాల్స్ కేన్సర్ కణాలు సొంతంగా వాటికటే ఆత్మహత్య చేసుకొనేలా చేస్తాయని తాజాగా శాస్త్రవేత్తలు గుర్తించారు. క్వెర్సిట్రిన్ అనే సమ్మేళనం క్యాన్సర్ కణాలను ఉత్తేజితం చేసి సూసైడ్ చేసుకొనేలా చేస్తాయని పేర్కొన్నారు.

# విజయం మాదే

## సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి.. బీఆర్ఎస్ పాలనలో వ్యవస్థల విధ్వంసం

## కాంగ్రెస్ పార్టీ కనిపించకుండా చేసే కుట్రలు.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు తరువాయి 2 వ పేజీలో...



# ఫిరాయింపుల విచారణ షురూ

## మొదటి రోజు పూర్తయిన ప్రత్యక్ష విచారణ

### స్పీకర్ ఎదుట నలుగురు ఎమ్మెల్యేలు హాజరు

### ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలలకు సంబంధించిన కేసుపై మొదటి రోజు స్పీకర్ విచారణ ముగిసింది. సోమవారం తన చాంబర్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి ఈ విచారణ కొనసాగింది. ఇవాళ విచారణకు ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డితో పాటు వారి తరఫు న్యాయవాదులు హాజరయ్యారు. వీరితో పాటు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు వీరి తరఫున న్యాయవాదులు విచారణకు తరువాయి 2 వ పేజీలో...

# రాశి ఫలాలు

27.9.2025

30-09-2025 రాశి ఫలితాలు

మేషం: ఆదాయం తగినంత ఉండదు. ఉద్యోగమున కీలక పత్రాలు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో వైద్య సంప్రదింపులు చేయవలసి వస్తుంది. దూరప్రయాణ సూచనలు ఉన్నవి. దైవ సేవా కార్యక్రమాలలో విశేషంగా పాల్గొంటారు. ఉద్యోగ యత్నాలు కొంత మందకొడిగా సాగుతాయి.

వృషభం: కుటుంబ సభ్యుల ప్రవర్తన కొంత మానసికంగా చికాకు కలిగిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో నిదానంగా వ్యవహరించాలి. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తికావు. ఆర్థిక వ్యవహారాలు అంతంత మాత్రంగా ఉంటాయి. సంతానం విద్యా విషయాలపై దృష్టి సారించడం మంచిది.

మిథునం: దైవ సేవ కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది. బంధు మిత్రులు ఆగమనం ఆనందం కలిగిస్తుంది. స్త్రీ సంబంధ విషయాలలో కొంత జాగ్రత్తగా వ్యవహరించాలి. వ్యాపారస్తులకు అధికారులతో వివాదాలు కలగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత పెరుగుతుంది. ఆదాయ మార్గాలు అనుకూలంగా సాగుతాయి.

కర్కాటకం: రావలసిన సొమ్ము సకాలంలో వసూలు అవుతుంది. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. శత్రు పరమైన సమస్యలు నుండి తెలివిగా బయటపడతారు. సమాజంలోకి కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. వృత్తి ఉద్యోగాల్లో మీ పనితీరుతో అధికారులను ఆకట్టుకొంటారు. వ్యాపారాలు మరింత లాభసాటిగా సాగుతాయి.

సింహం: ముఖ్యమైన వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలు చేయడం మంచిది కాదు. దైవ సేవా కార్యక్రమాలకు ధన సహాయం చేస్తారు. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారాలలో నూతన పెట్టుబడుల విషయంలో పెద్దలు సలహాలు తీసుకుని ముందుకు సాగడం మంచిది.

కన్య: వృత్తి వ్యాపారాలలో పని ఒత్తిడి అధికమై సమయానికి నిద్రహారాలు ఉండవు. ధన వ్యవహారాలలో ఇతరులకు మాట ఇవ్వటం మంచిది కాదు. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో విశేషంగా పాల్గొంటారు. వ్యాపార విస్తరణకు తీసుకునే నిర్ణయాలు కొంత వ్యతిరేక ఫలితాలు ఇస్తాయి.

తుల: నూతన వ్యాపారాలు ప్రారంభించక పోవడం మంచిది. సోదరులతో స్థిరాస్తి వివాదాలు ఉంటాయి. కుటుంబ సభ్యులు మీ మాటతో విభేదిస్తారు. జీవిత భాగస్వామితో మాటపట్టింపులు ఉంటాయి. వ్యాపార వ్యవహారాలు కొంత మందకోడిగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు వలన తగిన విశ్రాంతి ఉండదు.

వృశ్చికం: ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది. వృధా ఖర్చులు విషయంలో పునరాలోచన చేయటం మంచిది. నేత్ర సంబంధిత అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. దైవ కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో చర్చలు ఫలించవు. నిరుద్యోగ ప్రయత్నాలు కొంత నిధానంగా సాగుతాయి.

ధనస్సు: కుటుంబ సభ్యుల నుండి ఆశించిన ధన సహాయం అందుతుంది. నిరుద్యోగులకు అధికారుల అండదండలతో ఉన్నత అవకాశాలు పొందుతారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. వ్యాపారాలలో విశేషమైన లాభాలను పొందుతారు.

మకరం: వృత్తి ఉద్యోగాలలో అధికారులతో సమస్యలు శిరో బాధను కలిగిస్తాయి. ధన పరంగా ఒడిదుడుకులు తప్పవు. దీర్ఘకాలిక రుణాలు ఒత్తిడి వలన నూతన రుణాలు చేయవలసి వస్తుంది. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. నిరుద్యోగులు మరింత కష్టపడవలసి వస్తుంది.

కుంభం: వృత్తి వ్యాపారాలు అనుకూలముగా సాగుతాయి. రాజకీయ ప్రముఖుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. మిత్రుల నుండి ఆశించిన ధన సహాయం అందుతుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి ఉద్యోగమున స్థాన చలనాలు ఉంటాయి. కుటుంబ సమస్యలు రాజీ చేసుకుంటారు.

మీనం: వృత్తి ఉద్యోగమున పనులు జాప్యం కలిగినప్పటికీ నిదానంగా పూర్తిచేస్తారు. నిరుద్యోగులకు లభించిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి.




# పైరసీ వీరుడికి నెలకు 9 లక్షల జీతం

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): సినిమాలను పైరసీ చేస్తున్న దేశంలోనే అతిపెద్ద ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. ఆరుగురిని అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి కంప్యూటర్లు, హార్డ్‌డిస్కులు, ల్యాప్‌టాప్‌లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ టూల్స్‌తోపాటు ఇతర సాంకేతిక పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ ముఠా వివరాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సోమవారం మీడియాకు వెల్లడించారు. రెండు రకాలుగా సినిమా పైరసీ జరుగుతుందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఒకటి థియేటర్‌కు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి పైరసీకి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రెండోది అందరూ విస్తుపోయేలా డిజిటల్ శాటిలైట్‌ను కూడా హ్యాక్ చేసి పైరసీ చేస్తున్నారని చెప్పారు. పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేసి బెట్టింగ్, గేమింగ్ యాప్ ప్రకటనల ద్వారా ఆదాయం పొందుతున్నారని వివరించారు. సింగిల్, హిట్ 3 సినిమాల పైరసీ జరిగినప్పుడు తమకు ఫిర్యాదులు అందాయని సీవీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు తమిళనాడులోని కరూర్‌కు చెందిన సిరిల్ అని పేర్కొన్నారు. 2020 నుంచి అతను నాలుగు పైరసీ వెబ్‌సైట్‌లను నడుపుతున్నాడని చెప్పారు. కంప్యూటర్ సైన్స్ చదివిన సిరిల్ సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నాడని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏజెంట్లను నియమించుకుని అన్ని భాషల సినిమాలను పైరసీ చేస్తున్నాడని అన్నారు. హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో ఉన్న మంత్ర మాల్ థియేటర్‌లో జానా కిరణ్‌కుమార్ రెడ్డి సినిమాకు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి టెలిగ్రామ్ ఛానల్ ద్వారా మరొకరికి పంపించారని చెప్పారు. హైఎండ్ కెమెరా ఉన్న సెల్‌ఫోన్‌తో నిందితులు సెల్‌ఫోన్లను జేబులో గానీ, పాప్‌కార్న్ డబ్బాలో కానీ పెడతారని అన్నారు. ప్రత్యేక యాప్ ఉపయోగించి సినిమాలను ఈ ముఠా పైరసీ చేసిందని అన్నారు. ఈ యాప్ వల్ల రికార్డింగ్ చే స్తున్నప్పుడు సెల్‌ఫోన్ స్క్రీన్‌లైట్ కూడా ఆఫ్‌లో ఉంటుందని అన్నారు. దీంతో ఎవరికీ ఏ అనుమానం రాదని అన్నారు. ఇతర భాషల చిత్రాలను రికార్డింగ్ చేసేందుకు ఏజెంట్లు కూడా ఉన్నారని అన్నారు. బీహార్‌లోని పాట్నాకు చెందిన అశ్విన్ కుమార్ అనే 22 ఏళ్ల యువకుడు ఈ కేసులో మరో నిందితుడు అని చెప్పారు. డిజిటల్ మీడియా సర్వర్లను హ్యాక్ చేసి సినిమాలను అప్‌లోడ్ చేస్తున్నాడని తెలిపారు. ఇతను 1020 సినిమాలను నేరుగా సర్వర్లను హ్యాక్ చేసి అప్‌లోడ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇతను కేవలం సినిమాలకు సంబంధించిన సర్వర్లు మాత్రమే కాకుండా ప్రభుత్వ విభాగాల వెబ్‌సైట్లు, ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌ను కూడా హ్యాక్ చేయగలిగే సామర్థ్యం కలిగి ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ వెబ్‌సైట్లు హ్యాక్ చేసి ఉద్యోగుల జీతాల వివరాలు పొందాడని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్ హ్యాక్ చేసి కేవలం ఎన్నికల జాబితాను మాత్రమే చూశారని అన్నారు. బిహార్‌లో ఉన్న అతని ఇంటికి తమ టీమ్ వెళ్లిందని.. అతని ఇంటికి 22 సీసీటీవీ కెమెరాలు పెట్టుకున్నాడని చెప్పారు. పట్నాలో కూర్చుని పలు కంపెనీల సైట్లను హ్యాక్ చేశాడని తెలిపారు. నిందితుల వల్ల పలు కంపెనీల వాళ్లు తమ ఉద్యోగులను అనుమానించే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ సినిమాల పైరసీని ప్రధానంగా ప్రోత్సహిస్తున్నది బెట్టింగ్, గేమింగ్ యాప్ నిర్వాహకులే అని సీవీ ఆనంద్ తెలిపారు. పైరసీ సైట్లలోని లింక్‌లను క్లిక్ చేస్తే యూజర్ వివరాలన్నీ పైరసీ ముఠాకు వెళ్తాయన్నారు. ఎక్కువ సినిమాల పైరసీని కిరణ్, అశ్వనీకుమార్ ముఠా వల్లే జరిగిందని తెలిపారు. ఈ సినిమాలను పైరసీ చేసేందుకు సిరిల్ అనే వ్యక్తి నెదర్లాండ్స్, ప్యారిస్‌కు చెందిన ఐపీ అడ్రస్‌లు వాడుతున్నారని సీవీ ఆనంద్ తెలిపారు. ఇతనికి బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు నెలకు రూ.లక్షలు ఇస్తున్నారని తెలిపారు. ఈ ముఠా బిట్‌కాయిన్లు, క్రిప్టో కరెన్సీ రూపంలోనే డబ్బులు తీసుకుంటుందని వివరించారు. ఇప్పటివరకు 500 సినిమాలు పైరసీ చేసినట్లు గుర్తించామన్నారు. సిరిల్ వద్ద కుబేర మూవీతో సహా అనేక సినిమాలను గుర్తించామని, అలాగే 10 క్రిప్టో కరెన్సీ వాలెట్లు, మూడు బ్యాంకు ఖాతాలను గుర్తించామని అన్నారు. ఈ ముఠా పైరసీ వల్ల తెలుగు సినీ పరిశ్రమకు రూ.3,700 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా వేశారు.



## మన బతుకమ్మ.. పూల పర్వతం

మొదటి పేజీ తరువాయి

తిలకించేందుకు మంత్రులు సీతక్క , జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి హాజరయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ విజయం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ పటంలో నిలబెట్టామని, ఆడబిడ్డల ఐక్యత ప్రపంచానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గల్లీలలో గరిట తిప్పే చేతులు నేడు గిన్నిస్ బుక్ రికార్డు సాధించే బతుకమ్మను రూపొందించడం గొప్ప శుభ పరిణామమని.. మహిళలు అన్ని రంగాలలో ఆకాశాన్ని సైతం చీల్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా బతుకమ్మ పాట పాడి ఉత్సవ వాతావరణాన్ని పెంచారు. ప్రజా గాయని విమలక్క సమ్మక్క సారక్క, చాకలి ఐలమ్మ వంటి వారి స్ఫూర్తిని గుర్తుచేస్తూ, మహిళల పిడికిళ్లు రేపటి భవిష్యత్తుకు మార్గదర్శకాలు అవుతాయని తెలిపారు. ప్రముఖ గాయని గీతా మాధురి బతుకమ్మ గీతాలు ఆలపించి మహిళల్లో మరింత ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమం అనంతరం, గిన్నిస్ బుక్ రికార్డుల ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలను మంత్రులకు అందజేశారు.

## ఇక పల్లె పోరు

మొదటి పేజీ తరువాయి

అన్నారు. అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇక, కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు, 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని అన్నారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని పేర్కొన్నారు.

## ఫిరాయింపుల విచారణ షురూ

మొదటి పేజీ తరువాయి

హాజరయ్యారు. ఈ సందర్భంగా పిటిషన్ దారులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులకు మధ్య క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం స్పీకర్ ఈ విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో పలు ఆంక్షలు విధించారు.

## స్థానిక విజయం మాదే


మొదటి పేజీ తరువాయి

అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారన్న నమ్మకముందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం అన్నదాతలు లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై కోపంగా ఉన్నారని తెలిపారు. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలాగా సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. ఉన్న హైదరాబాద్ నగరాన్ని ఉద్ధరించే పరిస్థితి లేదు కానీ.. కొత్త నగరాన్ని కడతానని రేవంత్‌రెడ్డి ఫోజులు కొడుతున్నారని దెప్పిపొడిచారు. నగరంలో కనీసం మోరీలు శుభ్రపరిచే పరిస్థితి లేదని, వీధి దీపాలు వెలిగించే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. మున్సిపల్ శాఖ మంత్రిగా విఫలమైన ముఖ్యమంత్రి.. మరో కొత్త నగరం కడతానని పోజులు కొడుతున్నారని విమర్శించారు. ఒకప్పుడు తెలుగువారు దేశంలో ఉన్నారని ఎన్టీఆర్ నిరూపిస్తే.. దేశంలో తెలంగాణ వారున్నారని కేసీఆర్ నిరూపించారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## విజయం మాదే

మొదటి పేజీ తరువాయి

బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్‌ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నామన్నారు.



## విదేశీ సినిమాలపై 100% టారిఫ్

మొదటి పేజీ తరువాయి

ట్రంప్ ఆరోపించాడు. అందువల్ల, ఈ దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించడానికి, నేను యునైటెడ్ స్టేట్స్ వెలుపల నిర్మించబడే అన్ని సినిమాలపై 100% సుంకం విధిస్తున్నాను అని.. ఈ చర్యతో అమెరికా సినిమా పరిశ్రమను నేను అగ్రస్థానంలో నిలుపుతానని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒకప్పుడు అమెరికన్ సినిమాలకు మారుపేరుగా ఉన్న హాలీవుడ్ ఇప్పుడు ఇబ్బందుల్లో పడిందని, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రేక్షకులను సినిమా థియేటర్లకు వెళ్లడానికి ఇష్టపడటం తగ్గించాయని తెలిపారు. బాక్సాఫీస్ అమ్మకాలలో గణనీయమైన తగ్గుదల కనిపించింది చెప్పుకొచ్చాడు. అయితే ఈ కొత్త సుంకాలు ఎప్పటి నుంచి? అమల్లోకి వస్తాయి. వాటని ఎలా విధిస్తారు? అనేది దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ సినిమాలపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందని సినీరంగ నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే అమెరికాలో తెలుగు సినిమాలకు పెద్ద మార్కెట్ ఉంది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో అమెరికాలో తెలుగు సినిమాల విడుదలపై ప్రభావం చూపనుంది.

## విద్య, ఉద్యోగవాణి

**సీఐటీడీలో ప్రవేశాలు**

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ) హైదరాబాద్‌లో 2025 సంవత్సరానికి ఎంటెక్ 2 ఏళ్ల కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. అర్హత గల అభ్యర్థులు అక్టోబర్ 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

కోర్సుల వివరాలు:

1. ఎంఈ టూల్ డిజైన్(ఎంఈటీడీ)
2. ఎంఈ టూల్ డిజైన్ మెకాట్రోనిక్స్(ఎంఈఎం)

అర్హత: కోర్సును అనుసరించి సబంధిత విభాగంలో బీటెక్/బీఈలో ఉత్తీర్ణత ఉండాలి.

వయోపరిమితి: 45 ఏళ్లు

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ఆధారంగా

దరఖాస్తు ఫీజు: రూ.1000

ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: 2025 అక్టోబర్ 14

# మెలోడీ.. మరోసారి!

రాసిన ముందుమాట వివరాలను ఇటలీకి చెందిన ‘అడ్నక్రోనోస్’ వార్తా సంస్థ వెల్లడించింది. ‘సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ, సమాజ బలం, మహిళా శక్తిని గౌరవించడం వంటి అంశాలు రెండు దేశాల మధ్య ఉన్న బలమైన బంధానికి పునాదులు’ అని మోదీ పేర్కొన్నట్లు తెలిపింది. ఈ పుస్తకం సమకాలీన రాజకీయ నాయకురాలిగా, దేశభక్తురాలిగా మెలోనీ స్ఫూర్తిదాయక గాథను వివరిస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మోదీ అన్నారు. ప్రధాని మోదీ తన పట్ల చూపిన ఆదరణపై జార్జియా మెలోనీ స్పందించారు. “ప్రధాని నరేంద్ర మోదీ మాటలు నన్ను ఎంతగానో గౌరవించాయి, నా హృదయాన్ని తాకాయి. ఆయన పట్ల నాకూ అంతే ప్రగాఢమైన గౌరవం ఉంది. ఈ భావాలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇది మన దేశాల మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనం” అని ఆమె చెప్పినట్లు ఇటలీ మీడియా పేర్కొంది. ప్రధాని మోదీ ఒక పుస్తకానికి ముందుమాట రాయడం చాలా అరుదని, ఇది కేవలం మూడోసారి మాత్రమేనని ఇటలీ మీడియా విశ్లేషించింది. గతంలో 2014లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి ఆనందీబెన్ పటేల్, 2017లో ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు హేమమాలిని ఆత్మకథలకు మాత్రమే ఆయన ముందుమాట రాశారు. కాప్28 సదస్సులో మోదీ, మెలోనీ కలిసి తీసుకున్న సెల్ఫీ తర్వాత సోషల్ మీడియాలో ‘చమెలోడీ’ అనే హ్యాష్‌ట్యాగ్ ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజా పరిణామం వారి మధ్య ఉన్న స్నేహపూర్వక, రాజకీయ సంబంధాన్ని మరింత స్పష్టంచేస్తోంది.



# బాలయ్య Vs మెగా ఫ్యాన్స్





## బాలకృష్ణ వ్యాఖ్యలపై మెగా ఫ్యాన్స్ ఆగ్రహం

## చిరంజీవి వార్నింగ్‌తో శాంతించిన సంఘాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు తెలుగు సినిమా-రాజకీయ పరిశ్రమల్లో తుఫాను సృష్టించాయి. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని 'సైకో' అని పిలవడంతో పాటు, మెగాస్టార్ చిరంజీవి పేరు ఉటంకించడం వల్ల మెగా అభిమానులు కోపానికి గురయ్యారు. కోట్ల మందికి ఆరాధ్యుడిగా ఉన్న వ్యక్తిపై సమయం సందర్భం లేకుండా దుర్భాషలాడిన బాలకృష్ణపై ఆగ్రహంతో ఊగిపోతున్నారు. విషయాన్ని మరింత సీరియస్‌గా తీసుకోవాలని చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ భావించింది. అందులో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సమీపంలోని ఓ హోటల్‌లో సమావేశమైంది. తెలుగు రాష్ట్రాల్లోని 300 పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నార. సోషల్ మీడియా, ద్వారా విషయాన్ని తెలుసుకున్న చిరంజీవి సున్నితంగా వాళ్లకు క్లాస్ తీసుకున్నట్టు తెలుస్తోంది. "అలాంటి పనులు చేయొద్దు" అని అభిమానులను హెచ్చరించినట్లు తెలిసింది. అసలేం జరిగిందంటే.. సెప్టెంబర్ 25న ఏపీ అసెంబ్లీ సమావేశంలో అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ సినిమా పరిశ్రమలోని పెద్దలను ఎలా అవమానించారో వివరిస్తూ బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఉదాహరణలు చెప్పారు. ఈ సందర్భంగా చిరంజీవి ప్రస్తావన వచ్చింది. చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్‌ను, చిరంజీవి పరుషపదజాలంతో విమర్శలు చేశారు. ఆయన కామెంట్స్ చేసిన కాసేపటికే చిరంజీవి ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. నాడు జగన్ ఆహ్వాం మేరకే తామంతా వెళ్లామని అందుకే బాలకృష్ణ, తన సినిమా టికెట్ ధరలు పెరిగాయని గుర్తు చేశారు. బాల్రృష్ణ కామెంట్స్ చేయడం, దానికి వెంటనే చిరు స్పందించంలో ఒక్కసారి తెలుగు రాష్ట్రాలు షేక్ అయ్యాయి. దీంతో గొడవలు మొదలయ్యాయి. బాలకృష్ణ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో, మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో బాలయ్యకు వ్యతిరేకంగా పోస్టలు పెట్టడం మొదలుపెట్టారు. ఈ వివాదంపై ఇటు జనసేన, అటు టీడీపీ సైలెంట్‌గా ఉంటూ వచ్చాయి. చివరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబు కూడా స్పందించలేదు. వైసీపీ మాత్రం పవన్, మెగా ఫ్యామిలీని ప్రశ్నిస్తూ వచ్చింది. అసెంబ్లీలో అవమానపరిచిన బాలకృష్ణపై ఎందుకు రియాక్ట్ కావడం లేదని ప్రశ్నించింది. చివరకు వివాదం తీవ్రమవుతుందని గ్రహించిన ఏపీ సీఎం చంద్రబాబు పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. అనారోగ్యం పేరుతో పరామర్శ చేసినప్పటికీ అసలు విషయం చిరంజీవి- బాలకృష్ణ వివాదమే అంటున్నాయి ఇరు పార్టీ వర్గాలు. అసెంబ్లీ కూడా చంద్రబాబు ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. టార్గెటెడ్‌గా ఎవరిపై విమర్శలు చేయొద్దన్నారు. అలా చేస్తే మూల్యం చెల్లించుకుంటారని రాష్ట్రం నష్టపోతుందని అన్నారు. మరోవైపు ఈ వ్యాఖ్యలకు మూల కారణమైన కామినేని తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలను కూడా రికార్డుల నుంచి తొలగించారు. ఇలా పలు మార్గాల్లో వివాదం పరిష్కరించేందుకు కూటమిలో ప్రయత్నాలు జరగాయి. ఇక్కడితో వివాదం సద్దుమణిగిందని అంతా అనుకున్నారు. కానీ ఇన్ని కామెంట్స్ చేసిన బాలకృష్ణ తన వ్యాఖ్యనలపై ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోవడం, సోషల్ మీడియాలో ఆయన ఫ్యాన్స్ బాలయ్య ఎక్కడైనా ఇలానే మాట్లాడుతారనే ఎలివేషన్స్ ఇవ్వడంతో మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యారు. పై స్థాయిలో వివాదం పరిష్కారమైనట్టు కనిపించినా కింది స్థాయిలో మాత్రం వారు ఏదో ఒకటి చేయాలని కసితో ఉన్నారు. అందుకే ప్రత్యేకంగా సమావేశమై కేసులు పెట్టేందుకు ప్లాన్ చేశారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సమీపంలో మెగా ఫ్యాన్స్ సమావేశమై, బాలకృష్ణ చేసిన కామెంట్స్‌ను ఖండించారు. తెలుగు రాష్ట్రాల్లోని 300 పోలీస్ స్టేషన్లలో బాలకృష్ణకు వ్యతిరేకంగా ఫిర్యాదులు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో 50 మంది మెగా ఫ్యాన్ లీడర్లు పాల్గొన్నారు. "చిరంజీవిని అవమానించడం సరికాదని" అని తీర్మానం చేశారు. సమాచారం ప్రకారం, 'అవమానకర వ్యాఖ్యలు'సెక్షన్ కింద ఫిర్యాదులు దాఖలు చేయాలని ప్లాన్ చేశారు. విషయం తెలుసుకున్న చిరంజీవి, తన అభిమానులను సున్నితంగా వార్నింగ్ ఇచ్చారు. చిరంజీవి ఫ్యాన్ క్లబ్ లీడర్లతో ఫోన్‌లో మాట్లాడి, "అలాంటి పనులు చేయొద్దు. మన అభిమానులు ఎప్పుడూ శాంతియుతంగా ఉండాలి. రాజకీయ వివాదాల్లో పడకూడదు" అని హితబోధ చేశారని తెలుస్తోంది. చిరంజీవి సూచనతో మెగా ఫ్యాన్స్ ఫిర్యాదు ప్లాన్‌ను విరమించుకున్నారు.

## స్థానిక సమరంలో కాషాయమే కింగ్

**కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌తో ప్రజలు విసిగిపోయారు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం చేసిందని రాంచందర్ రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా పూర్తి విరక్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు. తమ పార్టీ విజయానికి బలమైన పునాదులు ఉన్నాయని రాంచందర్ రావు తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు.

## అన్నపూర్ణ క్యాంటీన్లు ఇక ఇందిరమ్మ క్యాంటీన్లు

**హైదరాబాద్‌లో ప్రారంభం.. రూ.5కే భోజనం**



ఖైరతాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్‌ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది. ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్‌ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు. తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు క్యాంటీన్లు కేటాయిస్తామని చెప్పారు. అనతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.

## బీఆర్‌ఎస్ నేత కార్తీక్ రెడ్డి అరెస్టు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌ఛార్జ్ కార్తీక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశను కేసీఆర్ హయాంలో రూపొందించిన ప్రణాళిక ప్రకారమే నిర్మించాలని కోరుతూ కార్తీక్ రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన శిలాఫలకం వద్ద వారు నిరసన తెలుపుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ మైండ్ స్పేస్ వద్ద కార్తీక్ రెడ్డిని అరెస్టు చేసిన నార్సింగి పోలీసులు, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టుకు ముందు కార్తీక్ రెడ్డి, ఇతర బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు నిర్మించ తలపెట్టిన రెండో దశ మెట్రో పనులను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక పోటీ.. వీరు అనర్హులు!

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): తెలంగాణలో స్థానిక సమరానికి నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఎంతోమంది ఆశావహులను 'ముగ్గురు పిల్లల' నిబంధన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఎన్నికల ప్రకటనతో సంతోషించాలో, ఈ నిబంధన చూసి నిరాశ చెందాలో తెలియని గందరగోళంలో పలువురు నేతలు ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. షెడ్యూల్ విడుదలతో గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు వేగవంతమయ్యాయి. అయితే, పోటీకి సిద్ధమవుతున్న వారిని పాత నిబంధన ఒకటి వెంటాడుతోంది. ప్రస్తుతం తెలంగాణలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం ప్రకారం, ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఈ నిబంధన కారణంగా చాలా మంది నాయకులు పోటీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం ఈ నిబంధనను ఇప్పటికే రద్దు చేసింది. కానీ, తెలంగాణలో మాత్రం పాత నిబంధనే కొనసాగుతుండటం గమనార్హం.

## ప్రమాదకరంలో మంజీరా

**ఏడుపాయల ఆలయానికి వెళ్లే దారులన్ని మూసివేత**

ఏడుపాయల, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): మంజీరా నది ఉగ్రరూపం దాల్చడంతో ఏడుపాయల వనదుర్గా ఆలయానికి వెళ్లే మార్గాలన్నింటినీ అధికారులు మూసివేశారు. వరద ఉద్ధృతి తగ్గకపోవడంతో గత 17 రోజులుగా వనదుర్గా భవానీ ఆలయం మూసివేసి ఉంది. ఆలయ ప్రాంగణం ఎదుట మంజీరా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఆలయం మూసివేసి ఉండటంతో రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్నారు. రాజగోపురంలో సరస్వతిదేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో మంజీరా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గత కొన్నిరోజులుగా ఏడుపాయల ఆలయం మూసివేసి ఉంది.

# పార్టీ పెడతా..!

## ప్రజలు కోరుకుంటే సిద్ధమే కల్వకుంట్ల కవిత స్పష్టీకరణ



లండన్/హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): కొత్త పార్టీ ఏర్పాటుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతానని వ్యాఖ్యానించారు. లండన్‌లోని తెలంగాణ ప్రవాసులతో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ జాగృతిని దేశానికి రోల్ మోడల్‌గా నిలపాలన్నదే తన సంకల్పమని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం తమ సంస్థ పనిచేస్తుందని వెల్లడించారు. ప్రజల జీవితాల్లో మార్పు తేవడంపై తమకు స్పష్టమైన ఆలోచన ఉందని కవిత అన్నారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉందని, తనకు తప్పనిసరిగా అవకాశం వస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. అప్పటి వరకు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలని కవిత అన్నారు. తన వెనుక ఏ జాతీయ పార్టీ లేదని కవిత పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని, తెలంగాణను భ్రష్టు పట్టిస్తోందని మండిపడ్డారు. ఇక బీజేపీ డీఎన్‌ఏ తనకు సరిపడదని తెలిపారు. ఇరవై ఏళ్లు బీఆర్‌ఎస్ కోసం పని చేశానని కవిత చెప్పారు. కొందరిలో స్వార్థం పురుడుపోసుకుందని, వారి వల్ల కోట్లాది మంది బాధపడవద్దనే తన తపన అన్నారు. పార్టీలో చీలికలు రావొద్దనే ఎంతటి ఇబ్బందినైనా తట్టుకొని నిలబడ్డానని, పార్టీలో చాలా అవమానాలు ఎదుర్కొన్నానని అన్నారు. తన ఓటమి మొదలు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి వరకు ఎన్నో కుట్రలు జరిగాయని ఆమె ఆరోపణలు చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆ తర్వాత మాట్లాడవలసి వచ్చిందని కవిత అన్నారు. పార్టీ తనను వద్దుకున్నదని, అందుకే పార్టీ ఇచ్చిన పదవిని వదులుకున్నానని కవిత అన్నారు. కష్టమవుతుందని తెలిసినా కేసీఆర్ బిడ్డగా ధైర్యంగా పంథాను ఎంచుకుంటానని కవిత అన్నారు. జైలు జీవితం తనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని కవిత అన్నారు. నిజమైన మార్పు కోసం తెలంగాణ ఉద్యమకారులు ఒక్కటై పనిచేయాలని పిలుపునిచ్చారు.



## నా స్టాప్ వచ్చేసింది: సజ్జనార్

**చివరిరోజు బస్సులో ప్రయాణించిన ఐపీఎస్**

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): నాలుగు సంవత్సరాలుగా టీజీఎస్‌ఆర్టీసీలో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం, ఇప్పుడు బస్సు దిగి కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం ఆసన్నమైందని వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా ఉన్న సజ్జనార్‌ను హైదరాబాద్ సీపీగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రయాణాలు ఆగిపోవచ్చు, కానీ ప్రయాణికులు ముందుకు సాగుతూనే ఉంటారు. ఇప్పుడు నా బస్సును పార్క్ చేసి తదుపరి సవాల్ దిశగా ప్రయాణం వేగవంతం చేయాల్సిన సమయం వచ్చింది. టీజీఎస్‌ఆర్టీసీకి డ్రైవర్లు, కండక్టర్లు జీవనాడి. అంకితభావంతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి, ప్రయాణికుడికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన పేర్కొన్నారు. త్వరలో టీజీఎస్‌ఆర్టీసీలో తన అనుభవాలను వివరణాత్మకంగా పంచుకుంటానని సజ్జనార్ తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజారవాణాపై తన అనుబంధాన్ని చాటుకుంటూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్-టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్ భవన్ వరకు బస్సులో ప్రయాణించారు. యూపీఐ ద్వారా చెల్లింపు చేసి కండక్టర్ వద్ద టికెట్ తీసుకున్నారు. అనంతరం ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు.

## సోషల్ వాణి




**ఫొటో: తేజ గౌడ్**

**పోస్ట్: సుధీర్ కుమార్ తాండ్ర (ఫేస్‌బుక్)**



## ఘనంగా సద్దుల బతుకమ్మ

మల్యాల, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా మాల్యాల మండలకేంద్రంలో సోమవారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులంతా ఆటపాటలతో, డీజే చప్పుళ్లతో బతుకమ్మ చుట్టూ ఆడి, పాడారు. గుంపులు గుంపులుగా బయలుదేరి గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు.

## బతుకమ్మను పేర్చిన మాజీ మంత్రి కొప్పుల

సద్దుల బతుకమ్మ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం కరీంనగర్‌లోని తన నివాసంలో స్వయంగా బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడ బిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.





## కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**సమావేశాలకు అనుమతి తప్పనిసరి..**

**ఫిర్యాదుల పరిశీలనకు కంట్రోల్ రూం**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): స్థానిక సంస్థల నోటిఫికేషన్ విడుదలై, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ స్పష్టం చేశారు. జిల్లాకు సంబంధించిన షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. సోమవారం నుంచి మోడ్ అఫ్ నోటిఫికేషన్ అమలులో ఉన్నందున పోస్టర్స్, వాల్ రైటింగ్స్, బ్యానర్లు తొలగింపునకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్నా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజా గౌడ్, జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, డీపీవో మదన్ మోహన్ పాల్గొన్నారు.



## ఏఎస్సైకి ఘనమైన వీడ్కోలు

**పోలీస్ వాహనంలో ఎక్కించి బ్యాండ్‌తో సాగనంపిన ఎస్పీ**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): పోలీస్ శాఖలో 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఏఎస్సై మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌కు జగిత్యాల ఎస్పీ ఘనమైన వీడ్కోలు పలికారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ.. ఆయనకు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏఎస్సై అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. అనంతరం మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌ను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ వెంకట రమణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్ఐ కిరణ్ కుమార్, ఎస్సైలు సతీశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఇన్‌స్టాలో ఫొటో.. కొట్టి చంపారు!

**హత్య కేసులో నిందితుల అరెస్టు.. వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో జరిగిన ఈ నెల 27న హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. సోమవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేచపల్లి గ్రామానికి చెందిన ఎదురుగట్ల సతీశ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ అమ్మాయితో ఉన్న ఫోటోను షేర్ చేశాడని, సదరు అమ్మాయి తన ప్రియురాలు అని పోస్ట్ చేశాడని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన అమ్మాయి కుటుంబసభ్యులు వినాంజీ, శాంత, జల, మరో మైనర్ కలిసి ఈ నెల 27న సతీశ్‌పై కర్రలతో దాడి చేశారని, ఈ దాడిలో అతడు అక్కడికక్కడే చనిపోయాడని వివరించారు. మృతుడి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి.. నిందితులను అరెస్టు చేశామని వెల్లడించారు. హత్య కేసును త్వరగా ఛేదించి నిందితులను పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్ ఎస్సై గీత, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

అమరావతి, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు. అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట కార్యక్రమాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



## కనకదుర్గమ్మకు చంద్రబాబు పట్టువస్త్రాలు

విజయవాడ, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో, సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం నేరుగా అమ్మవారి గర్భగుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలతో పాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులను కూడా ఆయన అమ్మవారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులకు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో ఇంద్రకీలాద్రిపై కోలాహలం నెలకొంది.

# ఏపీ హోంమంత్రికి చేదు అనుభవం

**సొంత నియోజకవర్గంలో ఆమె వాహనాన్ని అడ్డుకున్న మత్స్యకారులు**

**అనకాపల్లి జిల్లాలో బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకంగా తీవ్రమైన నిరసనలు**

అనకాపల్లి, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు తన సొంత నియోజకవర్గంలోనే తీవ్ర నిరసన ఎదురైంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఏర్పాటు చేయతలపెట్టిన బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకంగా స్థానిక మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సోమవారం గ్రామానికి వచ్చిన మంత్రి అనిత కాన్వాయ్‌ను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గత 16 రోజులుగా బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ రాజయ్యపేట మత్స్యకారులు నిరసన శిబిరంలో ఆందోళన చేస్తున్నారు. ఈ పార్క్ ఏర్పాటు వల్ల తమ సముద్ర తీరం కాలుష్యకాసారంగా మారుతుందని, ఇది తమ జీవనాధారమైన చేపల వేటను దెబ్బతీయడమే



కాకుండా ప్రాణాలకే ముప్పు తెస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "బల్క్ డ్రగ్ పార్క్ కంటే ఉరితాళ్లే మేలు" అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో, ధర్నా శిబిరాన్ని సందర్శించేందుకు వచ్చిన మంత్రి అనితకు స్థానికులు ఊహించని రీతిలో నిరసన తెలిపారు. ఆమె ప్రయాణిస్తున్న మార్గంలో చెట్లను నరికి అడ్డంగా పడేసి కాన్వాయ్‌ను నిలిపివేశారు. దీంతో మంత్రి తన వాహనం దిగి ఆందోళనకారులతో మాట్లాడాల్సి వచ్చింది. ఈ ప్రాజెక్టును తూర్పు గోదావరి నుంచి తమ ప్రాంతానికి మార్చడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారుల ఆందోళనపై స్పందించిన మంత్రి అనిత, వారి డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ సమస్యపై ఒక కమిటీని ఏర్పాటు చేసి తగిన నిర్ణయం తీసుకుంటామని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే, మంత్రి హామీతో మత్స్యకారులు సంతృప్తి చెందలేదు. కమిటీలు, పరిశీలనలు కాదని, ప్రాజెక్టును పూర్తిగా రద్దు చేసే వరకు తమ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటనతో అనకాపల్లి జిల్లాలో బల్క్ డ్రగ్ పార్క్ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## బెజవాడ దుర్గమ్మ సేవలో డీకే

విజయవాడ, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఆంధ్రప్రదేశ్ మంత్రి కొలుసు పార్థసారథి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉదయం ఆలయానికి చేరుకున్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు వేద పండితులు, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. దర్శనం తర్వాత మీడియాతో మాట్లాడుతూ, దుర్గామాతను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ యంత్రాంగం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని ప్రశంసించారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయిందని ఆయన అన్నారు.



## మిథున్ రెడ్డి విడుదల

**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్**

**71 రోజుల తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదల**

రాజమండ్రి, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో రాజంపేట ఎంపీ, వైసీపీ నేత మిథున్ రెడ్డికి ఊరట లభించింది. సుమారు 71 రోజుల పాటు జైలులో ఉన్న ఆయన సోమవారం రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక కోర్టు నేడు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మిథున్ రెడ్డి విడుదల నేపథ్యంలో జైలు వెలుపల సందడి నెలకొంది. ఆయన తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా జైలు వద్దకు వచ్చి కుమారుడికి స్వాగతం పలికారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 3,200 కోట్లకు పైగా మద్యం కుంభకోణం జరిగిందని ఏసీబీ అధికారులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డిని ఏ-4 నిందితుడిగా పేర్కొంటూ జూలై 20న అరెస్ట్ చేశారు. షెల్ కంపెనీల ద్వారా భారీ మొత్తంలో ముడుపులు సేకరించి, వాటిని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు చేరవేశారని ఛార్జ్‌షీట్‌లో అభియోగాలు మోపారు. అరెస్ట్ అయినప్పటి నుంచి బెయిల్ కోసం మిథున్ రెడ్డి పలుమార్లు ప్రయత్నించారు. మొదట హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు సెప్టెంబర్ 6న ఏసీబీ కోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. ఓటు వేసిన అనంతరం ఆయన తిరిగి జైలుకు వెళ్లారు. ఇటీవల సెప్టెంబర్ 19న సిట్ అధికారులు ఆయనను విజయవాడ కార్యాలయంలో విచారించారు. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కె. ధనుంజయ్ రెడ్డి, పి. కృష్ణమోహన్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజి గోవిందప్పకు కూడా ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడం గమనార్హం. ఈ స్కామ్‌పై ఏసీబీతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేస్తోంది.

## అంతర్వేది 500 మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం

కోనసీమ జిల్లా, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): కోనసీమ జిల్లా అంతర్వేది వద్ద బంగాళాఖాతం అనూహ్యంగా వెనక్కి తగ్గింది. ఏకంగా 500 మీటర్ల (అర కిలోమీటర్) మేర సముద్రం వెనక్కి వెళ్లడం తీవ్ర కలకలం రేపింది. సముద్రం వెనక్కి వెళ్లిన ప్రాంతమంతా ఇప్పుడు మోకాళ్ల లోతులో చిక్కటి ఒండ్రు మట్టితో నిండిపోయింది. ఈ అనూహ్య పరిణామంతో అంతర్వేది సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో సునామీ వంటి ప్రకృతి విపత్తులు సంభవించే ముందు ఇలాగే సముద్రం వెనక్కి వెళుతుందని పెద్దలు చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఇసుక మేటలు వేసే సముద్ర తీరం, ఇలా ఒండ్రుతో కనిపించడం వారిలో భయాన్ని మరింత పెంచుతోంది. గతంలోనూ అంతర్వేది వద్ద సముద్రం కొన్ని మీటర్ల మేర వెనక్కి వెళ్లిన సందర్భాలు ఉన్నాయని, అప్పుడు ఇసుక మేటలు ఏర్పడ్డాయని స్థానికులు చెబుతున్నారు. కానీ, ఈసారి ఏకంగా అర కిలోమీటర్ దూరం వెనక్కి తగ్గడంతో పాటు, ఒండ్రు మట్టి పేరుకుపోవడం మునుపెన్నడూ చూడలేదని వారు అంటున్నారు. ఈ వింత పరిణామం వెనుక కారణాలు తెలియక స్థానిక మత్స్యకారులు, గ్రామస్తులు ఆందోళనతో అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు.

# జగిత్యాల బీఆర్ఎస్‌లో టికెట్ రచ్చ

**జడ్పీటీసీ టికెట్ ఇవ్వాలన్న పాలెపు రాజు**

**పార్టీ మారిన ఎమ్మెల్యేతో తిరిగితే ఇస్తామా?**

**జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు ఆగ్రహం**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 29 (ఈవార్తలు): స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రావడమే తరువాయి.. అన్ని పార్టీల్లో టికెట్ల లొల్లి షురూ అయ్యింది. తాజాగా, సోమవారం జగిత్యాల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టికెట్ల లొల్లి చోటుచేసుకుంది. మాజీ ఎంపీపీ, సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు పాలెపు రాజు తనకు జడ్పీటీసీ టికెట్ ఇవ్వాలని జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావును కోరారు. అయితే, 'పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో ఎందుకు తిరుగుతున్నావ్? నన్ను అడగకుండా కవిత ఫ్లెక్సీ ఎందుకు తొలగించావ్?' అని జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో వచ్చి, టికెట్ ఇవ్వాలని ఎలా అడుగుతావని నిలదీశారు. ఒకానొక సందర్భంలో రాజును రూమ్‌లో వేసి కొట్టండి అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, కవిత ఫ్లెక్సీ తొలగించినందుకే తనపై కక్ష సాధింపులు చేస్తున్నారని పాలెపు రాజు ఆరోపించారు. తాను టీఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి కేసీఆర్ వెంటే ఉన్నానని తెలిపారు.



# అట్టుడికిన పీవోకే

**పాక్‌కు వ్యతిరేకంగా నిరసనలు**

**రోడ్ల పైకి వచ్చిన ప్రజలు**

**పాక్ సర్కారు బుల్లెట్ల వర్షం**





ముజఫరాబాద్: పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక అణచివేతను నిరసిస్తూ జనం పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. సోమవారం నుంచి 'షట్టర్ డౌన్, వీల్ జామ్' పేరుతో నిరవధిక బంద్‌కు పిలుపునివ్వడంతో పీవోకే వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్ బలవంతపు ఆక్రమణ నుంచి తమకు స్వేచ్ఛ కావాలంటూ ప్రజలు చేస్తున్న నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లుతోంది. పౌర సమాజ కూటమి అయిన అవామీ యాక్షన్ కమిటీ (ఏఏసీ) ఈ ఆందోళనలకు నాయకత్వం వహిస్తోంది. తమకు దశాబ్దాలుగా జరుగుతున్న అన్యాయంపై గళమెత్తిన ఈ కమిటీ 38 డిమాండ్లతో కూడిన ఒక జాబితాను ప్రభుత్వం ముందుంచింది. పీవోకే అసెంబ్లీలో పాకిస్థాన్‌లో నివసిస్తున్న కశ్మీరీ శరణార్థుల కోసం కేటాయించిన 12 సీట్లను రద్దు చేయాలన్నది వీరి ప్రధాన డిమాండ్. ఈ సీట్ల వల్ల స్థానిక ప్రజల ప్రాతినిధ్య హక్కు దెబ్బతింటోందని వారు ఆరోపిస్తున్నారు. వీటితో పాటు, గోధుమ పిండిపై సబ్సిడీ ఇవ్వాలని, మంగ్లా జలవిద్యుత్ ప్రాజెక్టు ఆధారంగా విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతున్నారు. "మా పోరాటం ఏ సంస్థకూ వ్యతిరేకం కాదు. 70 ఏళ్లుగా మా ప్రజలకు నిరాకరించిన ప్రాథమిక హక్కుల కోసం మాత్రమే" అని ఏఏసీ కీలక నేత షౌకత్ నవాజ్ మీర్ ముజఫరాబాద్‌లో స్పష్టం చేశారు. "ఇక చాలు. మా హక్కులు మాకు ఇవ్వండి, లేదంటే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది" అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు, ఈ ఆందోళనలను ఇస్లామాబాద్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలని చూస్తోంది. వేలాదిగా సైనికులను, పోలీసు బలగాలను పంజాబ్ నుంచి తరలించింది. నిరసనకారులు ఒక చోట చేరకుండా నిరోధించేందుకు ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేసింది. కీలక నగరాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను మూసివేసి, ప్రధాన పట్టణాల్లో సైనికులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆందోళనకు ముందు ఏఏసీ ప్రతినిధులతో ప్రభుత్వం, పీవోకే పరిపాలన అధికారులు 13 గంటల పాటు చర్చలు జరిపినా అవి విఫలమయ్యాయి. తమ ప్రధాన డిమాండ్ల విషయంలో రాజీపడేది లేదని ఏఏసీ తేల్చి చెప్పడంతో చర్చలు అర్ధాంతరంగా ముగిశాయి. ప్రస్తుతం పీవోకేలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరుపక్షాలు వెనక్కి తగ్గకపోవడంతో ఈ నిరసనలు పీవోకే రాజకీయ భవిష్యత్తులో ఒక కీలక మలుపుగా మారే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

## రెండు గంటలకు 11 కోట్లు తీసుకున్నా

**జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్**

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను ఒక రెండు గంటల పాటు సలహా ఇచ్చినందుకు రూ. 11 కోట్లు తీసుకున్నాను. ఇదీ... ఈ బీహార్ కుర్రాడి సత్తా" అని ఆయన అన్నారు. డొల్ల కంపెనీల ద్వారా తన పార్టీకి విరాళాలు వస్తున్నాయన్న ఆరోపణలపై ఆయన స్పందించారు. వృత్తిపరమైన ఫీజుల ద్వారానే తాను నిధులు సమకూర్చుకున్నానని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. జీఎస్టీ, ఆదాయపు పన్ను చెల్లించి తన సొమ్మును పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 1995లో ఒక హత్య కేసులో ఆయనను దోషిగా తేలారని, ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అప్పట్లో తాను మైనర్‌ను అంటూ తప్పుడు పత్రాలు సమర్పించడం ద్వారా ఆయన శిక్ష నుండి తప్పించుకున్నారని ఆరోపించారు. పదో తరగతి కూడా పూర్తి చేయని సామ్రాట్ చౌదరి డిగ్రీ పట్టా పొందడం ఆశ్చర్యం కలిగిస్తోందని ఆయన అన్నారు.

# బంగ్లాదేశ్‌లో గిరిజన బాలికపై గ్యాంగ్ రేప్

**చెలరేగిన హింస.. కాల్పుల్లో ముగ్గురి మృతి**



ఢాకా: బంగ్లాదేశ్‌లో ఓ గిరిజన బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం స్థానికంగా జాతుల మధ్య చిచ్చు రాజేసింది. ఆదివాసీ తెగలకు, వలస వచ్చిన బెంగాలీ వర్గాలకు మధ్య చెలరేగిన తీవ్ర ఘర్షణల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, సైనికులు, పోలీసులు సహా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. భారీగా భద్రతా బలగాలను మోహరించినా హింస అదుపులోకి రాకపోవడంతో ఆగ్నేయ బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. భారత్-మయన్మార్ సరిహద్దుల సమీపంలోని చిట్టగాంగ్ కొండ ప్రాంతమైన ఖగ్రాఛారి జిల్లాలో మంగళవారం ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ గిరిజన బాలిక ట్యూషన్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా సామూహిక అత్యాచారానికి గురైంది. అర్ధరాత్రి సమయంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను గుర్తించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. శనివారం నుంచి నిరసనలు ఉధృతం చేసి, టైర్లు కాల్చి, చెట్లను అడ్డంగా వేసి రహదారులను దిగ్బంధం చేశాయి. దీంతో ఆదివారం నాటికి ఈ ఆందోళనలు హింసాత్మక ఘర్షణలుగా మారాయి. ఖగ్రాఛారి జిల్లా కేంద్రంలో మొదలైన అల్లర్లు క్రమంగా ఇతర ప్రాంతాలకూ వ్యాపించాయి. ఇరు వర్గాల వారు ఒకరి వ్యాపార సముదాయాలపై, ఇళ్లపై మరొకరు దాడులు చేసుకుంటూ నిప్పు పెట్టారు. దీంతో జిల్లా కేంద్రానికి 36 కిలోమీటర్ల దూరంలోని గుయిమారా ప్రాంతంలో పరిస్థితి చేయిదాటింది. అక్కడ జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అహ్సన్ హబీబ్ మీడియాకు తెలిపారు. మృతదేహాలను ఖగ్రాఛారి సదర్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన చెప్పారు. మృతులు ఏ వర్గానికి చెందినవారో అధికారులు వెల్లడించలేదు. ఈ ఘర్షణల్లో 13 మంది సైనికులు, ముగ్గురు పోలీసులు కూడా గాయపడినట్లు హోంమంత్రిత్వ శాఖ ప్రకటించింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఖగ్రాఛారి పట్టణంలో, సమీప ప్రాంతాల్లో సెక్షన్ 144 విధించింది. సైన్యం, సరిహద్దు భద్రతా దళం, పోలీసులు గస్తీ కాస్తున్నప్పటికీ, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. అక్కడ కర్ఫ్యూ వాతావరణం నెలకొందని స్థానిక జర్నలిస్టులు తెలిపారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్ హోం శాఖ, తక్షణమే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది. ప్రజలందరూ సంయమనం పాటించాలని కోరింది. కాగా, బాలికపై అత్యాచారం కేసులో సైన్యం సహాయంతో ఓ బెంగాలీ యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు, కోర్టు ఆదేశాలతో ఆరు రోజుల కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు.

# విస్కీతో చీర్స్!

**దేశంలో విస్కీ అమ్మకాల్లో దక్షిణాది హవా.. అమ్మకాల్లో 58 శాతం వాటా దక్షిణాదిదే**

**టాప్‌లో కర్ణాటక.. టీజీలో 3.71 కోట్లు, ఏపీలో 3.55 కోట్ల కేసులు**

**ఉత్తర భారతదేశం వాటా కేవలం 20 శాతానికే పరిమితం**



న్యూఢిల్లీ/బెంగళూరు/హైదరాబాద్: దేశంలో మద్యం వినియోగం అనగానే అందరి దృష్టి దక్షిణాది రాష్ట్రాల వైపే మళ్లుతోంది. అందులోనూ దక్షిణ భారతదేశంలో ప్రజలు విస్కీని ఎడాపెడా తాగేస్తున్నారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (ఐఎంఎఫ్ఎల్)లో ఏకంగా సగానికి పైగా వాటా మన దక్షిణాది రాష్ట్రాలదే కావడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్ (సీఐఏబీసీ) తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన మొత్తం ఐఎంఎఫ్ఎల్ అమ్మకాలలో 58 శాతం వాటాను ఒక్క దక్షిణ భారతదేశమే కైవసం చేసుకుంది. ఈ ప్రాంతంలో మొత్తం 23.18 కోట్ల మద్యం కేసులు అమ్ముడైనట్లు సీఐఏబీసీ వెల్లడించింది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, తెలంగాణలో 3.71 కోట్ల కేసులు, ఆంధ్రప్రదేశ్‌లో 3.55 కోట్ల మద్యం కేసులు అమ్ముడయ్యాయి. ఈ రెండు రాష్ట్రాల అమ్మకాలు కలిపి దేశవ్యాప్త వాటాలో దాదాపు 9 శాతంగా నమోదయ్యాయి. కాగా, దేశంలోనే అత్యధికంగా 17 శాతం వాటాతో కర్ణాటక అగ్రస్థానంలో నిలిచింది. దక్షిణాదితో పోలిస్తే ఉత్తర భారతదేశం వాటా చాలా తక్కువగా, కేవలం 20 శాతానికే పరిమితమైంది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ 2.50 కోట్ల కేసుల అమ్మకాలతో ముందంజలో ఉంది. దేశవ్యాప్తంగా చూస్తే యూపీ ఆరో స్థానంలో నిలవగా, రాజస్థాన్ (9వ స్థానం), ఢిల్లీ (10వ స్థానం), హరియాణా (11వ స్థానం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో (ఎఫ్‌వై-24) దేశవ్యాప్తంగా 39.62 కోట్ల ఐఎంఎఫ్ఎల్ కేసులు అమ్ముడవగా, ఈ ఆర్థిక సంవత్సరంలో (ఎఫ్‌వై-25) ఆ సంఖ్య 40.17 కోట్లకు చేరిందని సీఐఏబీసీ డైరెక్టర్ జనరల్ అనంత ఎస్ అయ్యార్ తెలిపారు. మొత్తం మీద చూస్తే, గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా మద్యం అమ్మకాల్లో స్వల్ప వృద్ధి నమోదైంది.

# ఉగ్రవాదులుగా బిష్ణోయ్ గ్యాంగ్

**ప్రకటించిన కెనడా సర్కారు**

**హత్యలు, బెదిరింపులతో భయం సృష్టిస్తున్నందుకే**

**కెనడా క్రిమినల్ కోడ్ కింద అధికారిక జాబితాలో చేర్పు**



ఒట్టావా: గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నేతృత్వంలోని ముఠాపై కెనడా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా అధికారికంగా ప్రకటించింది. హత్యలు, కాల్పులు, దహనం, బెదిరింపుల ద్వారా ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న కారణంగానే ఈ కఠిన చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. కెనడా ప్రజా భద్రత శాఖ మంత్రి గ్యారీ ఆనందసంగరి ఈ విషయాన్ని వెల్లడించారు. బిష్ణోయ్ ముఠా ప్రధానంగా భారత్ నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నప్పటికీ, కెనడాలో కూడా తన ఉనికిని విస్తరించిందని తెలిపారు. ముఖ్యంగా, కెనడాలో స్థిరపడిన ప్రవాస భారతీయ వర్గాలను, వారి వ్యాపారాలను, ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా భయానక వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆయన పేర్కొన్నారు. క్రిమినల్ కోడ్ కింద బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చడం వల్ల దానిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో కెనడాలో ఉన్న బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఆస్తులు, వాహనాలు, బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం లేదా స్వాధీనం చేసుకోవడం సాధ్యమవుతుంది. అంతేకాకుండా, ఈ సంస్థకు నిధులు సమకూర్చడం, సభ్యులను చేర్చుకోవడం వంటి చర్యలను తీవ్రమైన నేరాలుగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఈ సందర్భంగా మంత్రి గ్యారీ ఆనందసంగరి మాట్లాడుతూ, "కెనడాలో నివసించే ప్రతి వ్యక్తికీ తమ ఇళ్లలో, సమాజంలో సురక్షితంగా జీవించే హక్కు ఉంది. బిష్ణోయ్ గ్యాంగ్ కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని హింసకు పాల్పడుతోంది. ఈ ముఠాను ఉగ్రవాద జాబితాలో చేర్చడం ద్వారా, వారి నేరాలను సమర్థంగా ఎదుర్కొని, అరికట్టడానికి మా భద్రతా సంస్థలకు మరింత శక్తివంతమైన సాధనాలు లభిస్తాయి" అని వివరించారు. ఈ నిర్ణయం వలన, శరణార్థుల రక్షణ చట్టం కింద దేశంలోకి ప్రవేశించే వారిపై నిర్ణయాలు తీసుకోవడానికి కూడా అధికారులకు సహాయపడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల కెనడాలో కపిల్ శర్మకు చెందిన రెస్టారెంట్ పై కాల్పులు, ఇతర దాడులు, బెదిరింపులకు పాల్పడినట్టు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# ప్రపంచంలోనే అతి ఎత్తైన బ్రిడ్జి ప్రారంభం



బీజింగ్: రెండు గంటల పాటు సాగే కష్టతరమైన ప్రయాణాన్ని కేవలం రెండు నిమిషాలకు కుదించడం సాధ్యమేనా? చైనా దీన్ని సుసాధ్యం చేసి చూపించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన వంతెనను నిర్మించి రికార్డు సృష్టించింది. గైజౌ ప్రావిన్స్‌లోని హువాజియాంగ్ గ్రాండ్ కెన్యన్ మీదుగా నిర్మించిన ఈ భారీ వంతెనను ఆదివారం అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ బ్రిడ్జి నిర్మాణంతో రెండు ప్రాంతాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గిపోయింది. లోతైన లోయకు 625 మీటర్ల (2,050 అడుగులు) ఎత్తులో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. బీపన్ నదిపై నిర్మించిన ఈ బ్రిడ్జి పొడవు సుమారు 2,900 మీటర్లు.

## పాక్‌తో క్రికెట్ పహల్గాం మృతులకు అవమానం: రౌత్

ముంబై: భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు? అని ప్రశ్నించారు.

## నేనెటు పారిపోతా?


**నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ**

ఖట్మండు: తాను దేశం విడిచి ఎక్కడకీ పారిపోనని నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ స్పష్టం చేశారు. ఇటీవల జెన్ జెడ్ ఆందోళనల నేపథ్యంలో ఆయన దేశం వీడి వెళ్ళనున్నట్లు ప్రచారం జరగడంతో ఆయన స్పందించారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పగించి తాను పారిపోతానని ఎలా అనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రతను, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. వరికీ భయపడేది లేదని, దేశంలోనే ఉండి రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా విధ్వంస శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికీ తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయని అన్నారు. రసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు సహా పలువురి పాస్‌పోర్టులను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవాలని ఆయన స్పష్టం చేశారు.

## కావాలనే విజయ్ ఆలస్యం

**అందుకే తొక్కిసలాట జరిగింది.. ఎఫ్ఐఆర్‌లో కీలక అంశాలు**

చెన్నై: టీవీకే అధ్యక్షుడు, నటుడు విజయ్ ఉద్దేశపూర్వకంగా ప్రచార సభకు ఆలస్యంగా రావటం వల్లనే దుర్ఘటన జరిగిందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. తమిళనాడులోని కరూర్‌లో విజయ్ ప్రచార సభలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. విజయ్ కావాలనే రాజకీయ బలప్రదర్శన చేయడంతోనే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు."విజయ్ ర్యాలీ శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. ఉదయం 11 గంటలకే జనం భారీ ఎత్తున తరలి వచ్చారు. మధ్యాహ్నం ఆయన అభిమానులను ఉద్దేశించి మాట్లాడాల్సి ఉండగా, ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించడానికే ఆయన ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారు. మధ్యాహ్నం నుండి ఎండలో నిలుచున్న ప్రజలు అలసిపోయారు. విజయ్ బస్సు షెడ్యూల్‌కు భిన్నంగా పలుచోట్ల ఆగింది. వాటికి అనుమతి కూడా లేదు. అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ప్రచార సభకు వచ్చిన వారికి మంచినీళ్లు, ఆహారం లేవంటూ చేసిన హెచ్చరికలను విజయ్ కానీ, పార్టీ సీనియర్ నాయకుడు ఆనంద్ కానీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. సాయంత్రం ఏడు గంటలకు విజయ్ వచ్చేసరికి జనసమూహాన్ని నిర్వహించడం కష్టంగా మారిందని, అదే తొక్కిసలాటకు దారి తీసిందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.





## జొమాటోలో 'హెల్తీమోడ్'

న్యూఢిల్లీ: పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఎంచుకునే వీలు కల్పించేలా జొమాటో సరికొత్త ఫీచర్ ను తీసుకువచ్చింది. ఫుడ్ డెలివరీలో రంగంలో ప్రముఖ సంస్థగా కొనసాగుతున్న జొమాటో... తన వినియోగదారులు ఆరోగ్యకర ఆహారాన్ని తీసుకునేందుకు ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా 'హెల్తీమోడ్' పేరుతో కొత్త ఫీచర్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఫీచర్ లోని ఆహార పదార్థాలను ఎంచుకునే ముందు వాటిలోని పోషక విలువల రేటింగ్ ను తెలుసుకునే వీలు కల్పించింది. ఈ ఫీచర్ ను పరిచయం చేస్తూ జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ తాజాగా ట్వీట్ చేశారు. 'ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం గురించి వినియోగదారుడికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కొత్త ఫీచర్ ను అందుబాటులోకి తీసుకొచ్చాం. నచ్చిన ఆహారాన్ని ఇంటి వద్దకు తెప్పించుకునేందుకు జొమాటో ఉపయోగపడుతోంది. అదే సమయంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేందుకు తోడ్పడాలనేది జొమాటో ఉద్దేశం. హెల్తీమోడ్ లోని ప్రతీ వంటకానికి ఒక స్కోర్ ఉంటుంది. ప్రొటీన్లు, కాంప్లెక్స్ కార్బ్స్, ఫైబర్, మైక్రోన్యూట్రియెంట్స్ ఆధారంగా లో-సూపర్ స్కోర్ కనిపించనుంది. ప్రస్తుతానికి హెల్తీమోడ్ గురుగ్రామ్ లో అందుబాటులోకి వచ్చింది. మిగతా నగరాల్లో తొందర్లోనే అందుబాటులోకి తీసుకొస్తాం. ఈ హెల్తీమోడ్ లో ఏవైనా లోపాలు ఉంటే చెప్పండి. మా మిషన్..బెటర్ ఫుడ్ ఫర్ మోర్ పీపుల్ లక్ష్యానికి ఇది దగ్గరగా ఉందని నేను భావిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## ఇడ్లీ ఒక మేఘం.. ఒక కల

**శశి థరూర్ అద్భుత కవిత్వం.. థరూర్‌కు డెలివరీ చేసిన స్విగ్గీ**

తిరువనంతపురం: కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌కు ఆంగ్ల భాషపై ఉన్న పట్టు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సామాన్యులకు అర్థం కాని కఠినమైన పదాలు వాడటంలో ఆయన దిట్ట. అలాంటి థరూర్ ఇప్పుడు ఓ సాదాసీదా వంటకంపై తన ఇంగ్లిష్ ప్రేమను కురిపించారు. దక్షిణాది ప్రజలు ఎంతో ఇష్టంగా తినే ఇడ్లీని పొగుడుతూ ఆయన చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. విషయంలోకి వెళ్తే, ఇటీవల ఎక్స్ వేదికగా ఒక నెటిజన్ ఇడ్లీని 'ఆవిరిలో ఉడికించిన పశ్చాత్తాపం' అంటూ విమర్శనాత్మకంగా పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్య శశి థరూర్ దృష్టికి వెళ్లడంతో ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఇడ్లీ గొప్పదనాన్ని వివరిస్తూ ఒక అద్భుతమైన పోస్ట్ పెట్టారు. "ఒక గొప్ప ఇడ్లీ అంటే అదొక మేఘం, ఒక గుసగుస, మానవ నాగరికత పరిపూర్ణతకు అద్దంపట్టే ఒక కల. అది బియ్యం, పప్పులతో చేసిన సున్నితమైన, తేలికైన అద్భుత సృష్టి. ఆవిరిపై ఉడికినప్పుడు నోట్లో వేస్తే కరిగిపోయేంత మెత్తగా ఉంటుంది.

ఈవార్తలు
# వినోదవాణి
CINEMA
మంగళవారం 30-9-2025 | www.evarthalu.com | 6

## వయ్యారి చిత్రం


జార్జియా ఆండ్రియానీ


## ప్రభాస్ అల్లరి.. రాజాసాబ్ ట్రైలర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మొన్నటివరకు చేసిన సినిమాలు ఒక లెక్క ఇప్పుడు రాబోయే సినిమా మరొక లెక్క అనేలా తన లైనప్ ను సెట్ చేసుకుంటున్నాడు. ఇక మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజాసాబ్ హారర్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ట్రైలర్ పై ముందునుంచి అంచనాలు గట్టిగానే పెంచారు. ఇక రిలీజ్ అవ్వగానే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. రొమాంటిక్ కామెడీతో పాటు హారర్ టచ్ కూడా కలిపి చూపించడం ఈ ట్రైలర్ ను స్పెషల్‌గా నిలిపింది. ప్రభాస్ లుక్, స్టైల్, డైలాగ్ డెలివరీ కాస్త కొత్తగానే ఉన్నాయి. డార్లింగ్ ను కామెడీ యాంగిల్ లో చూసి చాలా కాలమైంది. ఇక ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లాంటి హీరోయిన్స్ అందరూ స్క్రీన్ లో ఫ్రెష్ వైబ్ ఇచ్చారు. ఇక మహల్ కు సంబంధించిన రహస్యాలు దెయ్యం తాత గెటప్ లో సంజయ్ దత్ భయపెట్టనున్నట్లు తెలుస్తోంది. హారర్ కామెడీలో మంచి పట్టున్న మారుతి ఆ రూట్లో స్ట్రాంగ్ ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేసినట్లుగా అర్ధమవుతుంది. ఇక ముగ్గురు భామల మధ్య రొమాంటిక్ డోస్ తో పాటు పలు మాస్ అప్పీల్స్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎమోషనల్ గా బామ్మ సెంటిమెంటును కూడా జత చేసినట్లు అర్ధమవుతుంది. సినిమాలో ప్రధానంగా గ్రాఫిక్స్ బాగా ఇన్నట్లు హైలెట్ చేశారు. పొగ నుంచి వచ్చే దెయ్యాలు, వికృత రూపం, మొసలి అలాగే పెద్ద బల్లులు ఇలా గట్టిగానే విజువల్స్ ను చూపించనున్నట్లు అర్ధమవుతుంది. ఇక ఈ గ్రాఫిక్స్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. చివరలో తలకిందులుగా మహల్ లో రాజాసాబ్ గెటప్ లో ప్రభాస్ రోల్ డిఫరెంట్ గా ఉంది. ఆ క్యారెక్టర్ కూడా ఫోకస్ అయ్యేలా ఉంది. ప్రత్యేకంగా సాంగ్స్, హారర్ ఎలిమెంట్స్ మిక్స్ కావడంతో ట్రైలర్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీలా కనిపిస్తోంది. మొత్తానికి ది రాజాసాబ్ ట్రైలర్ ప్రభాస్ కెరీర్ లో కొత్తగా ప్రయత్నించిన ఎంటర్‌టైన్‌మెంట్ జానర్ ను చూపించింది. కామెడీ, రొమాన్స్, హారర్ అన్నీ కలిపిన ఈ సినిమా ట్రైలర్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. సినిమాను 2026 జనవరి 9న రిలీజ్ చేయనున్నట్లు ట్రైలర్ తో అఫీషియల్ గా మరో క్లారిటీ ఇచ్చేశారు. ఆ టైమ్ లో కంటెంట్ కాస్త క్లిక్కయినా కలెక్షన్స్ కు తిరుగుండదు. మరి మారుతి మ్యాజిక్ ఎంతవరకు క్లిక్కవుతుందోచూడాలి.


## ఇంటివాడు కాబోతున్న విరూపాక్ష డైరెక్టర్

విరూపాక్ష సినిమాతో ఇండస్ట్రీని షేక్ చేసిన డైరెక్టర్ కార్తీక్ వర్మ దండు. ఈ సినిమాతో సౌత్ లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి దుర్గ తేజ్ యాక్సిడెంట్ అయ్యాక కొద్దిరోజులు గ్యాప్ తీసుకున్న తర్వాత వచ్చిన విరూపాక్ష మూవీ ఆయన కెరీర్ కి కూడా ప్లస్ అయ్యింది. అయితే అలాంటి కార్తిక్ వర్మ దండు తాజాగా ఎంగేజ్మెంట్ చేసుకొని అందరికీ షాక్ ఇచ్చారు.. కార్తీక్ వర్మ దండు హర్షిత అనే అమ్మాయితో ఆదివారం రోజు ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. హైదరాబాదులో గ్రాండ్ గా వీరి ఎంగేజ్మెంట్ వేడుక జరిగింది. కార్తీక్ వర్మ దండు ఎంగేజ్మెంట్ వేడుకకి ఇండస్ట్రీ నుండి చాలామంది సెలబ్రిటీలు హాజరయ్యారు. అందులో నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ తో పాటు హీరో సాయి దుర్గ తేజ్, నాగచైతన్య,శోభిత ధూళిపాళ్ల వంటి కొంతమంది సెలబ్రిటీలు వీరి నిశ్చితార్థ వేడుకకు హాజరై సందడి చేశారు.



## స్పిరిట్‌లో మరో క్రేజీ హీరోయిన్

ప్రభాస్ స్పిరిట్ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్తుంది. ఈ సినిమా కోసం డైరెక్టర్ సందీప్ వంగ చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నాడని అనిపిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు మెగాస్టార్ చిరంజీవి కూడా ఉంటారన్న టాక్ క్రేజీగా మారింది. తెర మీద ప్రభాస్ ఒక్కడు కనిపిస్తేనే ఫ్యాన్స్ కి పూనకాలు వస్తాయి అందులో మెగాస్టార్ చిరంజీవి కూడా అంటే ఇక ఊహించుకుంటేనే నెక్ట్స్ లెవెల్ క్రేజ్ అనిపిస్తుంది. ఐతే స్పిరిట్ సినిమాలో ఆల్రెడీ సందీప్ వంగ హీరోయిన్ ని ఫిక్స్ చేశాడు. త్రిప్తి డిమ్రిని హీరోయిన్‌గా లాక్ చేశాడు. ఐతే ఇప్పుడు సినిమాలో మరో హీరోయిన్ కూడా ఉంటుందని తెలుస్తుంది. స్పిరిట్ సినిమాలో మలయాళ భామ మడోనా సెబాస్టియన్‌ను తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.



## దసరా సెలవుల్లో అల్లు అర్జున్

పుష్ప 2 సినిమాతో పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న అల్లు అర్జున్ కాస్త గ్యాప్ తీసుకుని అట్లీ దర్శకత్వంలో సినిమాను మొదలు పెట్టిన విషయం తెల్సిందే. సినిమా మొదలై చాలా రోజులు అవుతుంది. కానీ ఇప్పటి వరకు సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. కానీ అనధికారికంగా అందుతున్న సమాచారం ప్రకారం సినిమా షూటింగ్ ముంబైతో పాటు పలు లొకేషన్స్‌లో చేశారు. కీలక సన్నివేశాల చిత్రీకరణ చేశారు. దాదాపు రెండు నెలల పాటు ఏకధాటిగా షూటింగ్ చేయడం జరిగిందట. ముంబై, హైదరాబాద్‌కి అల్లు అర్జున్ పదుల సార్లు ప్రయాణించినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అంతే కాకుండా ఇదే సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ విషయమై అట్లీ, అల్లు అర్జున్ కూడా పలు సార్లు యూఎస్‌కి వెళ్లారు. అక్కడ అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలో ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నడుస్తుందని సమాచారం అందుతోంది. అయితే, అల్లు అర్జున్ కూడా తన దసరా సెలవులను స్నేహా రెడ్డి బర్త్‌డే సందర్భంగా యూరప్‌కి ప్లాన్ చేశాడు. వచ్చే నెల నుంచి మళ్లీ అట్లీ మూవీ షూటింగ్‌తో దాదాపు రెండు నెలల పాటు ఫుల్ బిజీగా బన్నీ ఉంటాడు. అందుకే ఈ గ్యాప్‌లోనే అల్లు అర్జున్ ఫ్యామిలీకి కావాల్సినంత సమయం ఇవ్వాలని భావిస్తూ ఉంటాడని తెలుస్తోంది. అట్లీ సినిమా కోసం బన్నీ ఏడాది సమయం కేటాయించబోతున్నాడు.



## ప్యారడైజ్ కోసం తొడల సుందరి

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇప్పటికే కొన్ని షెడ్యూల్స్ చిత్రీకరణ పూర్తయింది. అయితే ఇంత వరకూ హీరోయిన్ మాత్రం ఫైనల్ అవ్వలేదు. ఎవరూ ఊహకి రాని హీరోయిన్‌ను మేకర్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్యారడైజ్ లో నానికి జోడీగా యువ నాయిక కయాదు లోహార్ నితీసుకుంటున్నట్లు తెలిసింది. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ తో కయాదు టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. ఈసినిమాతో అమ్మడు యువతకు బాగా కనెక్ట్ అయింది. గ్లామర్ డాల్ గా ఫేమస్ అయింది.



## థామాలో అందాల రష్మిక

బాలీవుడ్‌లో రష్మిక చేస్తున్న చిత్రం థామా.. ఆయుష్మాన్ ఖురానా తో కలిసి ఈమె నటిస్తున్న హారర్ థ్రిల్లర్ డ్రామా అక్టోబర్ 21వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా నుంచి ఒక రొమాంటిక్ సాంగ్ విడుదల చేశారు మేకర్స్. ఇప్పటివరకు ఈ సినిమా నుండి విడుదలైన వీడియోలలో చాలా సీరియస్ గా కనిపించిన రష్మిక ఇందులో తొలిసారి యువతను ఆకట్టుకునేలా ఫోజులు ఇవ్వడంతో అభిమానులు సైతం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా ఈ పాటలో యువతకు ఎప్పుడు గుర్తుండిపోయే విధంగా తన అందాలతో రష్మిక ఆకట్టుకుందని చెప్పవచ్చు.

## తెర కోసం అనుష్క!





మెగాస్టార్ చిరంజీవి సరసన అనుష్క ను చూసే సమయం ఆసన్నమైందా? అనుష్క కోరిక సైతం నెరవేరబోతోందా? అంటే అవుననే తెలుస్తోంది. చిరంజీవి కథానాయకుడిగా 158వ చిత్రం బాబి దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది పట్టాలెక్కించాలని సన్నాహాలు చేస్తున్నారు. మాఫియా బ్యాక్ డ్రాప్ లో సాగే స్టోరీ ఇది. అయితే ఇందులో హీరోయిన్ గా అనుష్కను తీసుకోవాలని భావిస్తున్నారుట. ఈ నేపథ్యంలో బాబి..అనుష్కకు టచ్ లోకి వెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. ఆమె కూడా పాజిటివ్ గానే స్పందించిందని సమాచారం. చిరంజీవితో తెరను పంచుకోవాలని అనుష్క చాలా కాలంగా ఎదురు చూస్తోంది.




# టీమిండియా.. తగ్గేదేలే!

## రెండేళ్లలో మూడు ట్రోఫీలు కైవసం

ప్రపంచ క్రికెట్‌లో ఒక్కో జట్టు కొంతకాలం పాటు ఆధిపత్యం చెలాయించడం చూశాం. 1970 %-% 80వ దశకంలో వెస్టిండీస్ అజేయశక్తిగా అవతరించగా.. ఆపై ఆస్ట్రేలియా వంతు. స్టీవ్ వా కెప్టెన్సీ నుంచి రికీ పాంటింగ్ సారథ్యంలో వరల్డ్ కప్ టోర్నీల్లో హ్యాట్రిక్ విజయాలతో చరిత్ర సృష్టించింది ఆసీస్. ఆ తర్వాత ఇంగ్లండ్, న్యూజిలాండ్ పుంజుకోగా.. గత రెండేళ్లుగా భారత జట్టు శకం నడుస్తోంది. 'టోర్నీ, ఫార్మాట్ ఏదైనా కప్ మాదే' అన్నట్టుగా చెలరేగుతున్న టీమిండియా.. అంతర్జాతీయంగా అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తోంది. రెండేళ్లలో మూడు ట్రోఫీలు గెలవడం అంటే మామూలు విషయం కాదు. అందుకు నిలకడగా రాణించడం ఒక్కటే సరిపోదు ఒత్తిడిని చిత్తుచేయగల సత్తువ కూడా ఉండాలి. ఇప్పుడు టీమిండియాకు ఈ రెండూ ఉన్నాయి. అందుకే అజేయంగా ట్రోఫీలను ఎగరేసుకుపోతోంది. 2023లో సొంతగడ్డపై ఓటమన్నదే ఎరుగకుండా వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరిన రోహిత్ శర్మ బృందం.. అనూహ్యంగా ఆస్ట్రేలియా చేతిలో కంగుతిన్నది. ఆ ఓటమి నుంచి త్వరగానే తేరుకున్న టీమిండియా నిరుడు వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన టీ20 వరల్డ్ కప్‌లో పంజా విసిరింది. లీగ్ దశ నుంచి సూపర్ -8, సెమీ ఫైనల్లో అదిరే విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. దక్షిణాఫ్రికాతో హోరాహోరీగా సాగిన టైటిల్ పోరులో కోహ్లీ అర్ధ శతకంతో మెరవగా, బుమ్రా బెంబేలెత్తించాడు. పాండ్యా ఓవర్లో డేవిడ్ మిల్లర్ కొట్టిన బంతిని బౌండరీ లైన్ వద్ద సూర్యకుమార్ స్టన్నింగ్ క్యాచ్ అందుకోగా 7 పరుగుల తేడాతో గెలుపొందిన రోహిత్ సేన రెండోసారి పొట్టి వరల్డ్ కప్‌ను ముద్దాడింది. అంతేనా.. ఆ తర్వాత హిట్‌మ్యాన్ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగిన భారత్ ప్రత్యర్థులకు దడ పుట్టించింది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్‌పై విజయభేరితో ఫైనల్ చేరింది. టైటిల్ పోరులోనూ జూలు విదిల్చిన భారత క్రికెటర్లు కివీస్‌కు చెక్ పెట్టారు. మార్చి 25న జరిగిన ఫైనల్లో బ్లాక్‌క్యాప్స్ నిర్దేశించిన 251 పరుగుల లక్ష్యాన్ని మరో ఆరు బంతులు మిగిలి ఉండగానే ఊదిపడేసింది టీమిండియా.




## టోర్నమెంట్ ఫీజు మొత్తం భారత ఆర్మీకి

### సూర్యకుమార్ యాదవ్ గొప్ప మనసు

టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్ టోర్నమెంట్ ఆడినందుకు తనకు వచ్చే మ్యాచ్ ఫీజును భారత సైన్యానికి, పహల్గామ్ ఉగ్రదాడి బాధితుల కుటుంబాలకు విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. విజయం అనంతరం సూర్య కుమార్ యాదవ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'ఈ టోర్లమెంట్ ద్వారా నాకు వచ్చే మ్యాచ్ ఫీజును సాయుధ దళాలకు, పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు సాయం చేయడానికి దానం చేయాలని నిర్ణయించుకున్నాను. జై హింద్' అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు సూర్య కుమార్ యాదవ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఇది కద నిజమైన దేశభక్తి అంటే..' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. భారత టీ20 ఆటగాళ్లు ఒక్కో మ్యాచ్‌కు రూ.4 లక్షల వరకూ అందుకుంటారు. ఈ లెక్కన 2025 ఆసియా కప్‌లో ఏడు మ్యాచ్‌లకు గానూ సూర్య కుమార్ యాదవ్‌కు రూ.28 లక్షలు అందుకోనున్నారు. ఈ మొత్తాన్ని ఇండియన్ ఆర్మీ, పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అందించనున్నారు.

**టీమిండియాకు 21 కోట్ల ప్రైజ్ మనీ**

ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. రూ.21 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఆటగాళ్లతోపాటూ సహాయ సిబ్బందికి కూడా అందించనున్నట్లు తెలిపింది.




# విండీస్‌కు గాయాల బెడద

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో ముందంజ వేయాలనుకుంటున్న వెస్టిండీస్‌కు భారత పర్యటనకు ముందే వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టీమిండియాపై రెండు టెస్టుల సిరీస్ గెలుపొందాలనే కసితో ఉన్న ఆ జట్టును గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే యువ పేసర్ షమర్ జోసెఫ్ వైదొలగగా.. ఇప్పుడు సీనియర్ పేసర్ అల్జారీ జోసెఫ్ సేవల్ని కూడా విండీస్ కోల్పోనుంది. ఈమధ్యే గాయం నుంచి కోలకున్న జోసెఫ్ భారత్‌పై చెలరేగాలని భావించాడు. కానీ, అతడికి వెన్ను గాయం తిరగబెట్టింది. దాంతో.. స్కానింగ్ పరీక్షల అనంతరం అతడికి విశ్రాంతి ఇవ్వాలని వైద్యులు సూచించారు. సో.. వెస్టిండీస్ ప్రధాన పేస్ అస్త్రం అయిన జోసెఫ్ రెండు టెస్టుల సిరీస్‌కు దూరం కావాల్సి వచ్చింది. అతడి స్థానంలో ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్‌ను ఎంపిక చేయాలనుకున్నారు సెలెక్టర్లు. కానీ, అతడు నిరాకరించడంతో అన్‌క్యాప్ట్ ప్లేయర్ జెడియహ్ బ్లేడ్స్‌ను తీసుకున్నారు. ప్రస్తుతం యూఏఈ గడ్డపై నేపాల్‌తో టీ20 సిరీస్ ఆడుతున్న బ్లేడ్స్.. ఈ సిరీస్ ముగియగానే భారత్‌కు రానున్నాడు. కాగా, విండీస్, టీమిండియా మధ్య అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో తొలి టెస్టు మొదలవ్వనుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో భారత జట్టు మూడో స్థానంలో ఉండగా.. కరీబియన్ టీమ్ ఆరో స్థానంలో ఉంది.



## నారా లోకేశ్‌కు తిలక్ వర్మ గిఫ్ట్




ఏపీ మంత్రి నారా లోకేశ్‌కు టీమిండియా స్టార్ బ్యాటర్, ఆసియా కప్ ఫైనల్ హీరో తిలక్ వర్మ ప్రత్యేకమైన బహుమతి ఇవ్వనున్నారు. పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన ఫైనల్లో తిలక్ వర్మ(53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69 నాటౌట్)అజేయ హాఫ్ సెంచరీతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో ఉపయోగించిన క్యాప్‌ను నారా లోకేశ్‌కు ప్రేమతో ఇస్తున్నట్లు తిలక్ వర్మ పేర్కొన్నారు. ఈ మేరకు తిలక్ వర్మ సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేయగా.. నారా లోకేశ్ స్పందించారు. తిలక్ వర్మ బహుమతికి నారా లోకేశ్ ఫిదా అయ్యారు. 'తమ్ముడూ.. తిలక్ వర్మ ఈ బహుమతి నాకెంతో ప్రత్యేకమైనది. చాలా సంతోషంగా ఉంది. స్వదేశానికి వచ్చాక నీ చేతులతోనే నేరుగా తీసుకుంటా. ఛాంపియన్'అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

## తప్పు మా వాళ్లదే: పాక్



పాక్ ఓటమిపై మాజీ ప్లేయర్లు, దిగ్గజ ఆటగాళ్లు సొంత జట్టుపైనే విమర్శలు గుప్పించారు. షాహిద్ అఫ్రిది మాట్లాడుతూ నిరాశగా ఉందని.. కానీ తన జట్టు పరిస్థితి.. భారత జట్టు పరిస్థితి తనకు తెలుసన్నాడు. తప్పుడు ఎక్కడ ఉన్నాయో ప్రశ్నించుకోవాల్సిన సమయం ఇది.. చేసిన తప్పులే మళ్లీ పునరావృతమవుతున్నాయని.. వాటిని సరిదిద్దుకోవాలని.. ఆత్మ పరిశీలన చేసుకోవాలని మాజీ ప్లేయర్ రమీజ్ రాజా సూచించాడు. పాక్ మిడిలార్డర్ బలహీనంగా ఉందని.. ఓపెనర్లు విఫలమైతే మొత్తం మిడిల్ ఆర్డర్ కూలిపోతుందని.. జట్టు భయపడుతుందని.. వారికి మానసిక సమస్య ఉన్నట్లు అనిపిస్తుందని మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ వ్యాఖ్యానించాడు. బాసిత్ అలీ సైతం ఆటగాళ్ల నైపుణ్యంపై విమర్శలు గుప్పించాడు. ప్లేయర్స్ స్పెషలిస్ట్ క్రికెటర్స్ కాదా.. డబ్బు సంపాదించడం లేదా? మైదానంలో ఎందుకు పని ఆడరు? అంటూ ప్రశ్నించాడు.

## పాక్ మీడియా ఏడుపు

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో భంగపడ్డ పాకిస్తాన్.. దాన్నుంచి దృష్టి మరల్చేందుకు నానా కష్టాలు పడుతోంది. తమ జట్టు ఓటమికంటే షేక్ హ్యాండ్ వివాదాన్ని, ట్రోఫీ తీసుకోకపోవడాన్ని ఎక్కువగా హైలెట్ చేసేందుకు ట్రై చేస్తోంది. భారత్ క్రికెట్‌లోకి రాజకీయాలను తీసుకువచ్చిందని ఆరోపిస్తోంది. పాక్ పత్రిక డాన్ 'రాజకీయాలు మళ్లీ క్రికెట్‌లోకి ప్రవేశించాయి. భారత్ ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించి వివాదాన్ని సృష్టించింది' అంటూ అడ్డగోలుగా వార్తను రాసింది. జియో న్యూస్ 'భారత్ కొత్త నాటకం' అంటూ వార్తను వండి వార్చింది. 'వివాదాస్పద ఫైనల్‌లో పాకిస్తాన్‌ను భారత్ ఓడించింది' అని న్యూస్ ఇంటర్నేషనల్ కథనాన్ని రాసింది. 'మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించి భారత జట్టు కొత్త వివాదం రేపింది' అంటూ జియో టీవీ చెప్పుకొచ్చింది.

ఈవార్తలు
# ప్రజావాణి
సంపాదకీయం
నేటి ఈవార్తలు
మంగళవారం 30-9-2025 | www.evarthalu.com




# దుర్గా అవతారం

**దుర్గా అవతారం..** స్త్రీ శక్తి, ధర్మం, అసుర సంహారానికి ప్రతీకగా నిలుస్తుంది. అమ్మవారి అవతారం హిందూ పురాణాలలో అత్యంత ప్రముఖమైనది. అమ్మవారి అవతారం గురించి దేవీ మహాత్మ్యంలో వివరంగా వర్ణించబడింది. దుర్గా అంటే అజేయమైనది. దుర్గమమైనది. ఆమె దుష్టశక్తులపై విజయం సాధించే దేవత. మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడానికి ఆదిశక్తి స్వరూపంగా అవతరించింది. మహిషాసురుడు ఒక శక్తివంతమైన రాక్షసుడు, అతను రంభ అనే అసురుడు, ఒక మహిషం (గేదె) సంతతి. అతను బ్రహ్మదేవుని గురించి తపస్సు చేసి, ఒక వరం పొందాడు. ఈ వరం ప్రకారం, అతడిని ఏ పురుషుడు లేదా దేవత ఓడించలేరు. స్త్రీ చేతిలో మాత్రమే మరణిస్తాడు. ఈ వరంతో మహిషాసురుడు అహంకారంతో, దేవతలను, మూడు లోకాలను (స్వర్గం, భూమి, పాతాళం) ఆక్రమించాడు. దేవతలు అతని దౌర్జన్యాన్ని సహించలేక, సహాయం కోసం బ్రహ్మ, విష్ణు, శివుడు వద్దకు వెళ్ళారు. మహిషాసురుడిని సంహరించడానికి ఒక స్త్రీ శక్తి అవసరమని తెలిసిన దేవతలందరూ తమ శక్తులను కలిపి ఒక దివ్య స్త్రీ రూపాన్ని సృష్టించారు. ఈ రూపమే దుర్గా దేవి.

శివుడు: ముఖాన్ని సృష్టించాడు. త్రిశూలాన్ని ఇచ్చాడు

విష్ణువు: బాహుశక్తిని ఇచ్చాడు. చక్రాన్ని ఇచ్చాడు

బ్రహ్మ: పాదాలను సృష్టించాడు

ఇంద్రుడు: వజ్రాయుధాన్ని ఇచ్చాడు

యముడు దండం, వరుణుడు పాశం, అగ్ని శక్తి మొదలైనవి అందించారు

హిమవంతుడు: సింహాన్ని వాహనంగా ఇచ్చాడు

ఇతర దేవతలు: వివిధ దేవతలు ఆమెకు తమ ఆయుధాలను, శక్తులను అందించారు

ఈ విధంగా.. దుర్గా దేవి అనేక దేవతల శక్తుల సమ్మేళనంగా అవతరించింది. ఆమె అసాధారణమైన అందం, శక్తి దివ్యత్వంతో వెలిగింది. దుర్గా దేవి మహిషాసురుడితో తొమ్మిది రోజుల పాటు తీవ్రమైన యుద్ధం చేసింది. దీన్నే నవరాత్రి ఉత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ యుద్ధంలో మహిషాసురుడు వివిధ రూపాలను (మహిషం, సింహం, ఏనుగు, మానవుడు మొదలైనవి) ధరించి అమ్మవారిని ఎదిరించాడు. అయితే, దుర్గమ్మ తన దివ్య శక్తులతో అన్ని రూపాలనూ ఓడించింది. 10వ రోజున మహిషాసురుడు తన అసలు రూపంలో దుర్గాదేవితో యుద్ధం చేశాడు. దుర్గా దేవి తన త్రిశూలంతో అతని గుండెను గుండెలో గుచ్చి, సంహరించింది. ఈ సంఘటన విజయదశమి లేదా దసరా రోజున జరిగిందని నమ్ముతారు. ఈ విజయం అధర్మంపై ధర్మం విజయాన్ని సూచిస్తుంది. దుర్గా దేవి నవరూపాలనే తొమ్మిది రోజుల పాటు మనం ఆరాధిస్తున్నాం.దుర్గా దేవి ధర్మాన్ని రక్షించడానికి, అధర్మాన్ని నాశనం చేయడానికి అవతరించింది. ఆమె స్త్రీ శక్తికి ప్రతీక, ఇది సృష్టి, స్థితి, లయలను నియంత్రిస్తుంది. దుర్గమ్మ శుంభ, నిశుంభ రాక్షసులను కూడా సంహరించింది చండ-ముండ అనే రాక్షసులను ఆమె చండికా రూపంలో సంహరించింది. అందుకే ఆమెకు చాముండేశ్వరి అన్న పేరు వచ్చింది.

**- అలేఖ్య కట్కం**

# ఈ రోజు ప్రత్యేక 'కథ'

## ...నేడు ప్రపంచ అనువాద దినోత్సవం....





ప్రపంచ దేశాల్లో అనువాదం అతి ముఖ్యమైంది. అన్ని దేశాలతో పరస్పరం భాష, సంస్కృతి, సంప్రదాయాలను అర్థం చేసుకోవడంలో అనువాదానిది కీలకం. ప్రపంచంలో ఒక్కో చోట ఒక్కో భాషని వినియోగిస్తుంటారు. ఆయా భాషలను మాతృభాషల్లోకి అనువదించినప్పుడే, సదరు విషయంపై పూర్తి అవగాహన వస్తుంది. అంతర్జాతీయ అనువాద దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 30న జరుపుకుంటారు. ఈ రోజు అనువాదకులు, వివిధ భాషల మధ్య సాంస్కృతిక, సాహిత్య, సమాచార వినిమయాన్ని సులభతరం చేసే వారి కృషిని గుర్తించడానికి ఉద్దేశించబడింది. విద్య, శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక పత్రాలను అనువదించడం ద్వారా జ్ఞాన వ్యాప్తికి అనువాదకులు కీలక పాత్ర పోషిస్తారు.

అంతర్జాతీయ సమావేశాలు, ఒప్పందాలు, మరియు దౌత్య సంభాషణలలో అనువాదకులు భాషా అడ్డంకులను తొలగించి, శాంతి, సహకారాన్ని ప్రోత్సహిస్తారు. తెలుగు సాహిత్యంలో అనువాదం ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తెలుగు సాహిత్యాన్ని ఇతర భాషలలోకి అనువదించడం ద్వారా తెలుగు సంస్కృతిని ప్రపంచ వేదికపై ప్రదర్శించిన సందర్భాలెన్నో. ఇతర భాషల సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించి తెలుగు పాఠకులకు కొత్త జ్ఞానాన్ని, ఆలోచనలు అందుబాటులోకి తెచ్చారు. గురజాడ అప్పారావు, విశ్వనాథ సత్యనారాయణ వంటి రచయితల రచనలను ఇతర భాషలలోకి అనువదించారు. షేక్స్పియర్, టాల్స్టాయ్ వంటి అంతర్జాతీయ రచయితల రచనలు తెలుగులోకి అనువదించబడ్డాయి. ఈ రోజు సెయింట్ జెరోమ్, బైబిల్‌ను లాటిన్‌లోకి అనువదించిన నేపథ్యంలో ఆయన జ్ఞాపకార్థం ఈ రోజునును అనువాద దినోత్సవంగా జరుపుతున్నారు. ఆయనను అనువాదకుల సంరక్షకుడిగా భావిస్తారు. 1991లో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రాన్స్‌లేటర్స్ (ఫిట్) తొలిసారి ఈ రోజున అనువాద దినోత్సవాన్ని జరిపింది. 2017లో ఐక్యరాజ్య సమితి అధికారికంగా గుర్తించింది. భాషల మధ్య సేతువుగా పనిచేసే అనువాదకుల పాత్రను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడంలో, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడంలో వారి కృషిని శ్లాఘించే ఉద్దేశ్యమే ఈ అనువాద దినోత్సవం.

**– విశ్వజిత్ సామవరపు**

# ఆర్యభట్ట.. అంతరిక్షంలో ఆర్యావర్తం!

భారత దేశ మొట్టమొదటి ఉపగ్రహం 'ఆర్యభట్ట' ను 1975 ఏప్రిల్ 19న ప్రయోగించారు.ప్రాచీన భారత ఖగోళ శాస్త్రవేత్త, గణిత శాస్త్రజ్ఞుడు, జ్యోతిష్యుడు అయిన 'ఆర్యభట్ట' జ్ఞాపకార్థం భారత తొలి ఉపగ్రహానికి "ఆర్యభట్ట" అని పేరు పెట్టారు. భారతదేశం మొట్టమొదటి అంతరిక్ష యాత్ర, ఆర్యభట్ట ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించిన 19 ఏప్రిల్ 1975న నా ప్రారంభం అయి నిర్విరామంగా ఇంకా కొనసాగుతూనే ఉంది.



**1975** సంవత్సరం నాటికి భారతదేశానికి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టు అంతరిక్ష సాంకేతికవిజ్ఞానం అందుబాటులో లేదు. అందువలన అప్పటికి భారతదేశానికి మిత్రదేశమైన సోవియట్ యూనియన్ దేశం సహకారంతో వారి దేశంలోని అంతరిక్ష ప్రయోగకేంద్రం నుండి ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించారు.అంతరిక్ష విజ్ఞానం లో పరిణితి, అభివృద్ధి సాంధించుటకై, ఆర్యభట్ట ఉపగ్రహాన్ని భారతదేశానికి చెందిన ఇండియన్ స్పేస్ రిసెర్చ్ అర్గనైజెసన్ అంటే ఇస్రో తయారు చేసినది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ అంతరిక్ష వాహన ప్రయోగ కేంద్రం నుండి ,కాస్మోస్ -3%వీ%అనే ఉపగ్రహ వాహక రాకెట్ సహాయంతో, 1975 వ సంవత్సరం, ఏప్రిల్ 19వ తేదిన విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టడం వల్ల భారత్ కుడా భవిష్యత్ లో ఎన్నో అద్భుత ఫలితాలు సాధిస్తుందని ఆనాడే ప్రపంచం ఊహించింది అది నేడు మనం అంతరిక్షంలో సాధిస్తున్న పురోగతి వల్ల నిరూపించబడింది. ప్రయోగించిన నాలుగు రోజుల తరువాత 60 ప్రదక్షణలు పూర్తయిన అనంతరం ఉపగ్రహంలో విద్యుత్తుఉత్పత్తిలో లోపం వలన, ఈఉపగ్రహం పనిచెయ్యడం మానివేసినది. సోవియట్ యూనియన్ మీడియా వార్తల ప్రకారం ఈ ఉపగ్రహం అటు తరువాత కూడా కొంతకాలం వరకు పనిచేసి సమాచారాన్ని పంపినట్లు తెలుస్తున్నది.ఈ ఉపగ్రహం తిరిగి 1992 ఫిబ్రవరి 11 న భూవాతవరణంలో ప్రవేశించినది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని నిర్మించడం ఉద్దేశ్యం ఏమిటి, అది ఎలా ప్రయోగించబడింది, అంతరిక్షంలో దాని స్థానం ఏమిటి అనేదానిని పరిశీలిస్తే,ఆర్యభట్ట ఉపగ్రహం ఉద్దేశ్యం అయానోస్పియర్ లో ఎక్స్-రే గురించి ఖగోళ శాస్త్ర ప్రయోగాల గురించి, ఏరోనామిక్స్, సోలార్ ఫిజిక్స్లు ప్రయోగాలు చేయడం ఉద్దేశ్యంగా ప్రయోగించారు.

### ఉపగ్రహం గురించి..

ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులో అసెంబుల్ చేసి సోవియట్ యూనియన్ సహాయంతో రష్యా బిల్ట్ రాకెట్లో సోవియట్ యూనియన్ లోని 'కాపుస్తిన్న్ యార్' నుంచి 'కాస్మోస్ -3ఎం' అనే ఉపగ్రహ వాహక రాకెట్ సాయంతో విజయవంతంగా కక్ష్యలోకి భారతీయ శాస్త్రజ్ఞులు ప్రవేశ పెట్టారు. ఈ కృత్రిమ ఉపగ్రహం బరువు 360 కిలోలు, దాని అపోజీ, పెరిజీ పాయింట్లు వరుసగా 619 కి.మీ, 563 కి.మీ.ఇది 1.4 మీటర్ల వ్యాసంతో 26-వైపుల పాలిహెడ్రాన్ ఆకారంలో ఉంది. ఎగువ, దిగువన వదిలి, మొత్తం ఉపగ్రహం సోలార్ సెల్స్ తో కప్పబడి ఉంది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని భూమి వాతావరణంలోకి 96.3 నిమిషాల కక్ష్యలో ప్రవేశపెట్టారు, దాని వంపు 50.7 డిగ్రీలుగా నమోదైంది. ఈ ఉపగ్రహ ప్రయోగం నిమిత్తమై ఇండియా, సోవియట్ యూనియన్ మధ్య యూఆర్ రావు సారథ్యంలో 1972లో అంగీకారం కుదిరినది.వారు ఉపగ్రహం ప్రయోగించి నందుకు ప్రతి ఫలంగా సోవియట్ యూనియన్ వారు భారతదేశం రేవుల నుండి,ఓడల, లాచింగ్ వాహనాల మార్గాలను ట్రాక్ చెయ్యుటకు వారికి అనుమతి ఇవ్వడమైనది. ఆర్యభట్ట ప్రయోగం విజయం గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1976, 1997 సంవత్సరాలలో ప్రత్యేకంగా 2 రూపాయల నోట్ల పై ఆర్యభట్ట శాటిలైట్ చిత్రాన్ని ముంద్రించి మన భారతీయులందరూ ఎల్లవేళలా చూసేలా చేసింది. అంతరిక్షంలో మన విజయాలు ఇంకా నమోదు అవుతూనే ఉన్నాయి.



- గడప రఘుపతి రావు
raghupatiraog@gmail.com
9963499282

OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.